


ప్రజాజ్యోతి

# ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 09-1-2025 | పేజీలు: 17


## ఆదివాసీలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
- ప్రజలు యువత గంజాయికి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- ఇంద్రవెల్లి మండలం పట్నగూడ గ్రామంలో దుప్పట్ల పంపిణీ
- పోలీసులు మీకోసం లో భాగం గా 500 దుప్పట్లను ఉచితంగా పంపిణీ
- పాల్గొన్న ఎనిమిది గ్రామాల ప్రజలుదత్వరలోనే యువతకు జాబ్ మేళా ఏర్పాటు చేస్తానని హా మీ
- బాల్య వివాహాలకు, మూఢన మ్మకాలకు దూరంగా ఉండాలి
- డయల్ 100 ను విరివిగా వి నియోగించుకోవాలి
- ఎలాంటి వైద్య సమస్యలకైనా ప్రభుత్వ ప్రైవేటు, వైద్యులను సంప్రదించాలి





ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి)

8లో

## ఇంద్రవెల్లి లో అంతర్రాష్ట్ర గం జాయి రాకెట్ గుట్టురట్టు

- ఆరుగురు అంతరాష్ట్ర గంజా యి రవాణా ముఠా సభ్యుల అరెస్ట్
- 5 కేజీల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- ఏడుగురిపై ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు
- గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్న జిల్లా పోలీసులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

9లో



## భూమి పత్రాలు నకిలీ చేసి అక్ర మంగా స్థలం ఆక్రమణ చేసిన ప్రధాన నిందితుడు అరెస్ట్

**కోట్ల విలువైన భూమి కబ్జాకు యత్నం మావల సీఐ కర్ర స్వామి**





**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో భూమి పత్రాలు నకిలీ చేసి అక్రమంగా స్థలం ఆక్రమించిన ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడి ని అరెస్ట్ చేసినట్లు మావల సీఐ కర్ర స్వామి తెలిపారు. ఈ కేసులో ఫిర్యాదుదారు సెతి రా మాదేవి (67),అబశ్రీ-శ్రీభక్తాపూర్, ఆది లాబాద్ నివాసి. ఆమె భర్త స్వ ర్గీయ మహేష్ కుమార్ పేరిట మావల గ్రామం సర్వే నం. 181/8లో మొత్తం 5 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, అందులో 2 ఎకరాలు జాతీయ రహదారి 44 విస్తరణకు స్వాధీ నం కాగా, మిగిలిన 3 ఎకరాలు కుటుంబం ఆధీనంలో ఉన్నా యి. ఫిర్యాదుదారి కుమారుడు కోమాలో ఉండగా, అలాగే భర్త 2022లో మృతి చెందిన అనం తరం ఈ పరిస్థితిని అవకాశం గా తీసుకుని, ప్రధాన నిందితు డు దుర్వా నాగేష్ ఏ దుర్వా నాగేశ్వర్ (43), శాంతి నగర్, ఆదిలాబాద్ నివాసి, ఫిర్యాదు దారి దూరపు బంధువు జి. లక్ష్మతో కలిసి కుట్ర పన్ని 04-11-2024 తేదీతో నకిలీ అమ్మకపు ఒప్పంద పత్రాలు తయారు చేసి, హైవే పక్కన ఉ న్న విలువైన భూమిని అక్రమం గా ఆక్రమించేందుకు ప్రయత్నిం చినట్లు దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు. గత నెల 30న ఫిర్యాదుదారు తన భూమికి వెళ్లిన సమయంలో నిందితు లు అక్రమంగా ప్రవేశించి, దు ర్భాషలాడుతూ దాడి చేసేందు కు యత్నించినట్లు వెల్లడైంది. విచారణ అనంతరం ఎ1: దుర్వా నాగేష్ ఏ దుర్వా నా గేశ్వర్ (43) ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి నకిలీ అమ్మ కపు ఒప్పంద పత్రాలు (5 పేజీ లు) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ భూమి లావునీ పట్టా కింద స్వర్గీయ మహేష్ కుమార్ పేరిట నమోదు అయి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింద న్నారు. ఈ మేరకు క్రైం నం. 16/2026 కింద బిఎన్ ఎస్ సెక్షన్లు 318(4), 336, 338, 340, 329(3), 351(2) తీ/ష 3(5) ప్రకారం కేసు నమోదు చేసి, నిందితుడిని గురువారం జేఎఫ్‌సీఎం (పీసీఆర్) కోర్టు, ఆ దిలాబాద్ ఎదుట హాజరు పర చి 15 రోజుల న్యాయ రిమాం డ్ కోరినట్లు సీఐ కర్ర స్వామి తెలిపారు. పరారీలో ఉన్న సహ నిందితుడు జి. లక్ష్మతో పాటు ఇతరుల కోసం గాలింపు కొన సాగుతోందని, భూమి పత్రాల నకిలీ, అక్రమ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు.

# ప్రతి గ్రామపంచాయతీలో వివో భవనానికి రెండు గుంటల భూమి కేటాయించాలి.



**జన్నారం,జనవరి8(ప్రజాజ్యోతి):** డ్వాక్రా మహిళల కోసం ప్రతి గ్రామంలో వివో భవన నిర్మాణం కోసం ఆయా గ్రామాల సర్పంచులు రెండు గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, భూమి కేటాయింపునకు సహకరించాలని మండల ఐకెపి ఎపిఎం లలిత కుమారి కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపి భవనం ఆవరణంలో మండలంలోని నూతనంగా గెలిచిన సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సర్పంచులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడారు. మహిళా సంఘాలను అభివృద్ధి చేయడానికి ఆయా గ్రామాల్లో వివో భవనాలు నిర్మిస్తున్నామన్నారు. అందుకు ఆయా గ్రామాల సర్పంచులు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి సంబంధించిన రెండు గుంటల భూమిని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, తిమ్మాపూర్ సర్పంచ్ సంగీత రవి నాయక్, రాంపూర్ సర్పంచ్ నూతిరామయ్య, సింగరాయపేట సర్పంచ్ తొడసం రజిత, తపాలాపూర్ సర్పంచ్ కవిత, దేవుని గూడ సర్పంచ్ రాజేష్, కొత్తపేట సర్పంచ్ దినేష్, రోటిగూడ సర్పంచ్ గోపాల్, లోతర్రే సర్పంచ్ శంకర్ నాయక్, మల్యాల సర్పంచ్ భాగ్యలక్ష్మి ఇందన్పల్లి సర్పంచ్ శంకర్, లింగయ్య పల్లె సర్పంచ్ వనిత, మురుమడుగు సర్పంచ్ భారతి, బంగారు తండా సర్పంచి నీలాబాయి, ధర్మారం సర్పంచ్ ఆత్రం గోదావరి, జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి, కలమడుగు సర్పంచ్ నాగలక్ష్మి, చింతలపల్లె సర్పంచ్ పంజాల నరేష్,మొర్రిగూడ సర్పంచ్ తాళ్లపల్లి విజయ, కవ్వాల్ సర్పంచ్ లకావత్ సక్రు నాయక్ ఆయా గ్రామాల సిఏలు, ఎస్సీలు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రములో 2026 మునిసిపల్ ఎన్నికలకు ఖరారు కానున్న ముహూర్తం




**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** : తెలంగాణా రాష్ట్రములో 2026 మునిసిపల్ ఎన్నికలకు ముహూర్తం ఖరారు కాబోతున్నది . పోటీ చేసే అభ్యర్థులు 2026 మునిసిపల్ ఎన్నికల పోటీ కోసం కావలసిన పూర్తి సమాచారం తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. పోటీ చేసే అభ్యర్థులకు ఉండవలసిఅన అర్హతలు... పోటీ చేసే అందరు అభ్యర్థులకు ఒకేరకమైన అర్హతలు ఉంటాయి . భారత పౌరుడు అయి ఉండాలి , కనీసం 21 సంవత్సరాల వయస్సు పూర్తి అయి ఉండాలి, సంబంధిత మునిసిపల్ వార్డులో ఓటరు అయి ఉండాలి, ఏ కోర్ట్ ద్వారా అనర్హత ఉండకూడదు. ఇక రాజకీయ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థికి కావలసినవి ఏమిటంటే , ఆ పార్టీ నుంచి అధికారిక టికెట్ అనగా పార్టీ "బి " ఫామ్, బలపర్చే ఓటరు ( ప్రపోజర్ ) ఒక్కరు, పార్టీకి సంబందించిన ఎలక్షన్ సింబల్ వస్తుంది, నామినేషన్ ఫారమ్ అలాగే అఫిడవిట్ ఉండాలి . స్వతంత్ర ( ఇండిపెండెంట్ ) అభ్యర్థి (ఏ పార్టీకి చెందకుండా పోటీ చేసే వారై ఉండాలి. ఇక కావలసినవి 10 మంది బలపర్చే వారు ఏ వార్డ్ కి పోటీ చేస్తున్నారో ఆ వార్డ్ కి సంబంధించిన ఓటర్లు సంతకాలు, పార్టీ సింబల్ ఉండదు, ఎన్నికల అధికారి ఇచ్చే ఫ్రీ సింబల్ ఎంచుకోవాలి, నామినేషన్ ఫారమ్ , అఫిడవిట్ కావాలి. నామినేషన్ వేయడానికి కావలసిన డాక్యుమెంట్స్ ..నామినేషన్ ఫారమ్ (ఎన్నికల అధికారి వద్ద నుంచి పొందినది) , అఫిడవిట్ (ఆస్తులు, కేసులు వివరాలు), పోటీ చేయు అభ్యర్థి ఓటర్ ఐడీ / ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (అవసరానికి తగ్గట్టు),. పార్టీ అభ్యర్థి అయితే ఉ పార్టీ లెటర్ ( బి -ఫామ్) ఉండాలి . డిపాజిట్ (జమ చేయాల్సిన మొత్తం) ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం నిర్ణయిస్తారు. సాధారణంగా నామినేషన్ సమయంలో చెల్లించాలి. ఓట్లు తక్కువ వస్తే డిపాజిట్ జప్తు అవుతుందని అభ్యర్థులు గమనించాలి

**ఎలక్షన్ షెడ్యూల్.................**

1. నోటిఫికేషన్ విడుదల, 2. నామినేషన్ చివరి తేదీ, 3. స్క్రూటినీ (నామినేషన్ పరిశీలన), 4. ఉపసంహరణ, 5. పోలింగ్, 6. కౌంటింగ్ వీటిని స్టేట్ ఎలక్షన్ కమిషన్ ప్రకటిస్తుంది. ఇక అభ్యర్థులు ముఖ్యంగా గుర్తుంచుకోవాలసినవి ఏమిటంటే ..1. పార్టీ అభ్యర్థికి ? 1 ప్రపోజర్, 2. స్వతంత్ర అభ్యర్థికి ? 10 మంది ప్రపోజర్లు, 3. ప్రపోజర్ తప్పకుండా ఏ వార్డ్ కి సంబంధించిన వారు అదే వార్డ్ ఓటరు లిస్ట్‌లో పేరు తప్పనిసరి

4. పోటీ చేయు అభ్యర్థి కి మునిసిపల్ పరిధిలో ఓటు ఏ వార్డ్ లో ఉన్న అదే వార్డ్ లో లేదా ఇతర వార్డ్ లో పోటీ చేయవచ్చును, కానీ ఏ వార్డ్ కి పోటీ చేస్తే అదే వార్డ్ కి సంబందించిన ప్రపోజర్ (బలపరచే) వ్యక్తి ఉండాలి, 5. పార్టీ పరంగా అయితే ఒక్కరు

6. స్వతంత్ర అభ్యర్థి కి 10 మంది తప్పనిసరి సంతకం చెయ్యాలి, 7. ఒక పోటీ చేసే అభ్యర్థికి ప్రపోజర్ గా సంతకం పెట్టిన వ్యక్తి అదే వార్డ్ లో పోటీ చేసే మరొక అభ్యర్థి కి ప్రపోజర్ గా చెయ్యకూడదు, ఒకవేళ అలా చేస్తే నామినేషన్ తిరస్కరించబడుతుంది, నామినేషన్‌లో చిన్న చిన్న తప్పులు కూడా తిరస్కరణకు కారణం అవుతాయని గమనించాలి . ఇక మునిసిపల్ ఎన్నికల ఖర్చు పరిమితి విషయంలో పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. మునిసిపాలిటీ ఎన్నికల ఖర్చు పరిమితి వివరాల ప్రకారం నగర పంచాయతీ లకు 2 లక్షల వరకు ఉంటుంది. అదేవిధంగా గ్రేడ్ మునిసిపాలిటీ 3 లక్షలు, గ్రేడ్ మునిసిపాలిటీ 4 లక్షలు, గ్రేడ్‌ఉ× మునిసిపాలిటీ 5 లక్షలు, 5. మునిసిపల్ కార్పొరేషన్ 10 లక్షలు, ఖచ్చితమైన మొత్తాన్ని ప్రతి ఎన్నికకు ముందు స్టేట్ ఎలక్షన్ కమిషన్ అధికారికంగా ప్రకటిస్తుందని అభ్యర్థులకు అవగాహన ఉండాలి .

**పోటీలో ఉంటె పెట్టె ఖర్చు లో ఏమేమి వస్తాయి.........?**

ఖర్చులన్నీ ఎన్నికల ఖర్చులో ఖచ్చితంగా లెక్కిస్తారు.అందులో ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు, పోస్టర్లు, వాహనాల అద్దె, మైక్ / డీజే, సభలు, సమావేశాల ఖర్చు, సోషల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనం, నీరు, పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే లెక్కగానే పరిగణిస్తారు .ఈ ఖర్చుల రిజిస్టర్ ఏవిధంగా వ్రాయాలన్నది కూడా ముఖ్యమే సుమా. ప్రతి అభ్యర్థి తప్పనిసరిగ ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి,



# యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది కబడ్డీ పోటీలు

మంచిర్యాల కబడ్డీ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది కబడ్డీ పోటీలని రఘునాథ్ వెరబెల్లి తెలిపారు . స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మంచిర్యాల కబడ్డీ ప్రీమియర్ లీగ్ కు గురువారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారుల ఎంపిక పోటీలను రఘునాథ్ వెరబెల్లి ప్రారంభించారు . యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని రఘునాథ్ గారు తెలిపారు. జిల్లా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెరబెల్లి రవీందర్ రావు, రామ్ చందర్, సతీష్ రావు, గడ్డం స్వామి రెడ్డి, బోయిని దేవేందర్, సమరసింహా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ హైమాస్ట్ లైట్ పనులకు శంకుస్థాపన

**జైపూర్, జనవరి 8 (ప్రజా జ్యోతి):** జైపూర్ మిట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెం లో సోలార్ హైమాస్ట్ లైట్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కామెర మనోహర్, ఉపసర్పంచ్ రాజశేఖర్ గురువారం శంకుస్థాపన చేశారు.సి ఎస్ ఆర్ నిధుల కింద రూ.2 లక్షల 50 వేల వ్యయంతో ఈ సోలార్ హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.ప్రతి బతుకమ్మ సర్కిల్ వద్ద మహిళలకు భద్రత, వెలుతురు సౌకర్యం కల్పించేలా సోలార్ హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ కామెర మనోహర్ వెల్లడించారు. అలాగే త్వరలో రూ.5 లక్షలతో గ్రామ యువత కోసం ఓపెన్ జిమ్ నిర్మాణం చేపడతామని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల విషయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారని గ్రామ నాయకులు తెలిపారు. దాని ఫలితంగా కొమ్ముగూడెం అంగన్వాడి భవనం నిర్మాణం, గణపతి టెంపుల్ సర్కిల్ వద్ద నిధుల కింద రూ.2.50 లక్షలతో సోలార్ హైమాస్ లైట్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా ఏ ఈ పి ఆర్ రాజ్‌కుమార్ అంగన్వాడి భవనం నిర్మాణ స్థలాన్ని, సోలార్ హైమాస్ట్ లైట్ పనులను పరిశీలించి, కాంట్రాక్టర్లకు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.త్వరలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రైతుల వ్యవసాయ రోడ్లు, విద్యుత్తు సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ గుండు తిరుపతి,చంద్రయ్య తిరుపతి, మహిళలు,కొమ్ముగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.



## సాయి విద్యాలయం ఎస్‌వి హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు
## విద్యార్థులతో కళకళలాడిన సాయి విద్యాలయం ప్రాంగణం

**అసిఫాబాద్ కొమురం భీం జిల్లా, ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జనవరి 8 :** రెబ్బెన మండలంలోని సాయి విద్యాలయం (ఎస్వి) ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో గురువారం ముందస్తుగా సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించగా విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భోగి మంటలను ఏర్పాటు చేసి, పండుగ వాతావరణాన్ని కనులకు కట్టినట్లుగా చూపించారు. అలాగే విద్యార్థులు గాలిపటాలను ఎగురవేసి సంబరాలకు మరింత వన్నె తీసుకొచ్చారు. ముగ్గుల పోటీలకు జడ్జీలుగా రెబ్బెన ఉపసర్పంచ్ వరలక్ష్మి, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొందరపు శంకరమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మ, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ కుమారి మల్లికి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ వ్యవహరించారు. పోటీల్లో ప్రతిభ చూపిన అవిశా సురేష్, సాగరిక, గాయత్రి మేహతలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకోగా, వాటిని అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా రెబ్బెన ఉపసర్పంచ్ వరలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేసరి కిషన్



గౌడ్ మాట్లాడుతూ, సాయి విద్యాలయం పాఠశాల గత 29 సంవత్సరాలుగా అత్యుత్తమ విద్యను అందిస్తూ సమాజానికి, దేశానికి అనేకమంది మేధావులను అందించిందని తెలిపారు. ఈ పాఠశాల నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, పోలీసు శాఖలో సేవలందిస్తున్న అనేక మంది ఉన్నారని కొనియాడారు. ప్రస్తుతం ఉన్న తరం అవసరాలకు అనుగుణంగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్య అందించేందుకు కేరళ ఉపాధ్యాయులతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుప్పా నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సురేందర్ రాజ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రం తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దిన పత్రిక పఠనం విజ్ఞాన సాధనం

- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేణు మాధవ్
- నూతన సంవత్సర క్యాలండర్ల ఆవిష్కరణ

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** దిన పత్రిక పఠనం విజ్ఞాన సాధనం అని, నేడు దిన పత్రికలు చదవడం తగ్గిపోవడం బాధాకరమని,ప్రతి వ్యక్తి ప్రతి రోజు కనీసం ఒక గంట దిన పత్రికలు చదవటం అలవర్చుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు . గురువారం పోచారం సర్కిల్, కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ లో నవ తెలంగాణ దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ తరువాత ప్రతి వ్యక్తి కేవలం టి.వి, మొబైల్ కు పరిమితం కాకుండా ప్రతి రోజు దిన పత్రికలను చదవడం వలన ప్రపంచ, దేశ, రాష్ట్ర రాజకీయాల వార్తలు మన చుట్టూ జరుగుతున్న విషయాలను గమనించాలని,టి.వి, మొబైల్ కేవలం వినోద సాధనం మాత్రమే అని, నవ తెలంగాణ దిన పత్రిక ,లక్ష మెదళ్ళ కదలిక అని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల ఆవేదనలు,వారి పెన్షన్,వైద్య సేవల గురించి అక్షర రూపంలో వెలుగులోకి తీసుకొని రావాలని,



కార్మిక,కర్షక, పేద, బడుగు వర్గాల సమస్యలను ప్రతి నిత్యం ప్రచురిస్తున్న నవ తెలంగాణా దిన పత్రిక సంపాదకులు, సిబ్బంది, విలేఖరుల కృషి అభినందనీయమన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తో పాటు నవ తెలంగాణ ఉప్పల్ డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ గోపి, కొర్రెముల విలేఖరి శ్రీను, పోచారం విలేఖరి సాయి కిరణ్, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులైన రఫిక్,రవిందర్, కొట్టె మల్లయ్య, కొమరయ్య, రాజా నర్సు, లక్ష్మ నారాయణ,నాగేశ్వర్ రావు, ప్రభాకర్, ప్రకాష్ రావు, నాగేశ్వరరావు, చుక్కల నర్సయ్య,సర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల, కుక్కల భారి నుంఛి రాముని చెరువు వాకర్స్ సభ్యులను రక్షించాలి

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** కోతుల, కుక్కల భారి నుంఛి రాముని చెరువు వాకర్స్ సభ్యులను రక్షించాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఫారెస్ట్ అధికారులకు మంచిర్యాల జిల్లా రాముని చెరువు వాకర్స్ సభ్యుడు సీనియర్ సిటిజన్ గజెల్లీ వెంకటయ్య గురువారం విజ్ఞప్తి చేశారు . వారికి వినతి పత్రాలు సమర్పించారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట పైన గుంపులు గుంపులుగా కోతులు , కుక్కలు వాకింగ్ ట్రాక్లో శైవ విహారం చేస్తున్నాయని , కట్టపైకి వాకింగ్ కు వచ్చే మహిళలను జెంట్స్ ను కరిచిన సందర్భాలు ఎన్నో జరుగుచున్నవాణి, నిన్నకాక మొన్న ఉదయం వాకింగ్



చేస్తున్న వాకర్ పై కోతులు విపరీతంగా కరిచి గాయపరిచిన విషయాన్ని వారికి వినతి పత్రం లో తెలియజేసినట్లు తెలిపారు . ఇటు కోతులు అటు కుక్కలు వాకర్స్ పై గుంపులు గుంపులుగా వచ్చి చెలరేగిపోయి వాకర్స్ ను భయభ్రాంతులకు గురి చేస్తూ గాయాల పాలు చేస్తున్నవి కనుక ఈ కోతుల భారీ నుండి వాకర్స్ కి రక్షణ కల్పించేలా తగు చర్యలు చేపట్టగలరని కోరినట్లు గజెల్లీ వెంకటయ్య తెలిపారు .



## తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని కాలేజీ లో రోడ్డు లో గల తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సంస్కృతి, సాంప్రదాయాలకు అతీతంగా ఈ సంబరాలు అంబరాన్ని అంటాయని ఈ సందర్భంగా విద్యార్థినులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రంగోలి వేసి గొబ్బెమ్మలు పెట్టి ఆట, పాటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి. అనూష ఎన్ ఎస్ ఎస్ యూనిట్-1 కోఆర్డినేటర్ కె.రజిత, యూనిట్-2 కోఆర్డినేటర్ జి.ప్రభావతి, కల్చరల్ కోఆర్డినేటర్ కే. సరిత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సీఎం కప్ 2026 ప్రారంభం

**జైపూర్, జనవరి 8 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి, గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఉ2026 కార్యక్రమం జైపూర్ మండలంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు సమాన అవకాశాలు కల్పించి, క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. సీఎం కప్ఉ2026 పోటీల్లో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహకాలు, శిక్షణ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. పోటీలు ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, అలాగే ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు, స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడా సంఘాలు, యువత సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో తాసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు,సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్,మండల విద్యాధికారి శ్రీనివాస్,ఉన్నత పాఠశాల పీడీ గోపాల్, ఉపాధ్యాయులు,జైపూర్ గ్రామ సర్పంచ్ కె. భాస్కర్,సంపత్రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఎ. సుమన్, బి. ఉదయ్ కుమార్, టి. శ్రీనివాస్, డి. రజిత, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి
- తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు . మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వినతిపత్రం ఇచ్చారు . నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలలో ఉన్న అనేక కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని స్వాగతిస్తూనే రాష్ట్రంలో అత్యంత వెనుక బడిన కులాలు అయిన డి ఎన్ టి లకు కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న సంచార కులాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, ఈ కులాలు విద్యా, ఉద్యోగ ఆర్థిక, రాజకీయ రంగాల్లో మచ్చుకైన అవకాశాలు వచ్చినా సందర్భం లేదని తెలిపారు.



పొట్టకూటికోసం నానా అవస్థలతో సంచార జీవితాన్ని గడుపుతున్న కులాలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందించి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలతో పాటు వాళ్ళ ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాళ్ళ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరుతున్నామని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సంచార జాతుల సంక్షమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్, బీసీ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్ భీంసేన్, షలిమెల అంజయ్య ,రామగిరి రాజన్న చారి, ధర్మాజీ మల్లేష్, వేముల అశోక్ ,అంకం సతీష్, పంపరి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీసీ కార్మికులకు యాజమాన్యం నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలి

**రఘునాథ్ వెరబెల్లి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఎంసీసి కార్మికులకు యాజమాన్యం నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు .ఎంసీసీ సిమెంట్ కంపెనీ మూత పడటంతో కంపెనీలో పని చేస్తున్న 53 మంది కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు ఎంసీసీ కంపెనీ ఎదుట కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గురువారం సందర్శించారు . వారి రిలే దీక్షకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కంపెనీ యాజమాన్యం తక్షణమే స్పందించి ప్రతి కార్మికునికి 50 లక్షల రూపాయల నష్ట పరిహారం, రెండు గుంటల భూమి అందించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలుగా కార్మికులు, వారి కుటుంబాలు ఈ కంపెనీ పై ఆధారపడి ఉన్నాయని, కంపెనీ మూత పడటంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కంపెనీ యాజమాన్యం తక్షణమే స్పందించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, సతీష్ రావు, అరేందుల



శ్రీనివాస్, శివ కృష్ణ కార్మికులు పాల్గొన్నారు.

**నాలుగవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష....**

కాగా తమ సమస్యల పరిష్కారం కోసం ఎంసీసీ కంపెనీ కార్మికులు తమ రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు .ఈ దీక్ష గురవారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్నది . షరా మామూలు లాగే కార్మికులు ప్లే కార్డు లు పట్టుకుని తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని, తమకు న్యాయం చేయాలని ప్రతి కార్మికునికి 50 లక్షల రూపాయల నష్ట పరిహారం, రెండు గుంటల భూమి అందించాలని నినాదాలు చేశారు .

# ప్రాణాలకు ముప్పు తెచ్చే చైనా మాంజ ను వాడకూడదు.

**జన్నారం,జనవరి8(ప్రజాజ్యోతి):** మనుషులకు, వన్యప్రాణులకు, పక్షుల ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజాను వాడకూడదని కిందన పెళ్లి ఎఫ్ ఆర్ ఓ లక్ష్మనారాయణ సూచించారు.గురువారం రోజున



అన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మరియు ఇంధన పెళ్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చైనా మాంజా వాడకం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలకు ముప్పు తెచ్చే చైనా మాంజాను వాడకూడదని సూచించారు. చైనా మంజా తో మనుషులకు, పక్షలు, జంతువులకు ప్రాణహాని జరిగే అవకాశం ఉందన్నారు. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల కలిగే అనర్థాల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. అడవిలో మంటలు చెలరేగడం వల్ల అమూల్యమైన వృక్షసంపద కాలిపోవడమే కాకుండా, ఎన్నో వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతాయని, పక్షల ఆవాసాలు దెబ్బతింటాయని తెలిపారు. ఇది పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తుందని, అడవుల సంరక్షణ అందరి బాధ్యతని పేర్కొన్నారు. అనంతరం పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి రవి, గ్రామ పెద్ద బొంతల మల్లేష్, పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, బీట్ అధికారులు తన్వీర్ పాషా, రాజేశ్వర్ , పాఠశాల ఇంచార్జ్ తిరుపతి, మహేష్, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లా మెడికల్ అండ్ హెల్త్ శాఖల జిల్లా కార్యాలయం లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా మెడికల్ అండ్ హెల్త్ శాఖల జిల్లా కార్యాలయం లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంను గురువారం మంచిర్యాల జిల్లా మెడికల్ అండ్ హెల్త్ శాఖల జిల్లా కార్యాలయంలో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో నిర్వించారు . ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విచ్చేయగా, విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ , కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు లు హాజరు అయ్యారు . మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో మొత్తం 52 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వంను తీసుకున్నారు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని మిగిలి ఉన్న అన్ని శాఖల ఉద్యోగులు జనవరి 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని తెలిపారు . జిల్లాలోని ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదన్నారు . ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రణవానంద్ మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో తనిఖీలు.



**జన్నారం, జనవరి8(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని పాలు ఎరువుల దుకాణాలలో గురువారం రోజున మండల ప్రత్యేక అధికారి ఇండస్ట్రియల్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు మండల ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు అధైర్య పడవద్దని, అవసరం మేర మాత్రమే తీసుకోవాలని అన్నారు. ఎవరన్నా యూరియా అక్రమ సరఫరా కి పాల్పడిన, కృత్రిమ కొరత సృష్టించాలని చూసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభివృద్ధి అంటే కాంగ్రెస్: కాంట కాలనీలో రూ.50 లక్షల సీసీ రోడ్‌కు భూమి పూజ



**ఆసిఫాబాద్,టౌన్ జనవరి 8 (ప్రజాజ్యోతి):** ఏళ్ల తరబడి విపక్ష పాలనలో నిర్లక్ష్యానికి గురైన కాంట కాలనీకి ఎట్టకేలకు అభివృద్ధి ఊపిరి అందింది. మాటల రాజకీయాలు చేసిన వారు పక్కకు తప్పి, పనుల్లో చూపించే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. అందులో భాగంగా కాంట కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇరుకుల మంగ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇరుకుల మంగ మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యంతో ఆసిఫాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు నిజమైన అభివృద్ధి కనిపిస్తోందని స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ మున్సిపాల్టీతో పాటు కొమురం భీమ్ జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.91 కోట్ల నిధులను విడుదల చేసిందని తెలిపారు. ఆ నిధుల్లో భాగంగా కాంట కాలనీకి రూ.50 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణం చేపట్టడం అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, విపక్షం హయాంలో దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు.

# తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉన్నది

**టీబీజీకేఎస్ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్**



**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. అదేవిధంగా విలేఖరుల సమావేశం లో కూడా మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల విమర్శించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాటుపడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. పదేళ్ల తమ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు 19 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 24 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందన్నారు. సింగరేణి రక్షంచడానికి కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 48 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు ఈ విషయం లో తీవ్ర ఆందోళన, అశాంతితో గందరగోళంలో ఉన్నారన్నారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని , యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్, మంగీలాల్, కూసన వీరభద్రం, ప్రభాకర్ రెడ్డి, సదానందం, 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య, మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్, బండి రమేష్, బడితల సమ్మయ్య, నాగేల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, జాఫర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుంది



**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లో బీఎస్పీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని బీఎస్పీ రాష్ట్ర కో- ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం ప్రకటించారు. అదేవిధంగా ఈ నెల 15 న బీఎస్పీ పార్టీ అధ్యక్షురాలు ,మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదినం సందర్భం గా జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని నీలకంటేశ్వర హాస్పటల్లో గురువారం జిల్లా అధ్యక్షులు ముల్కలరాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం ముఖ్య అతిథి గా పాల్గొన్నారు . కార్యకర్తలను ఉద్దేశించి అయన మాట్లాడారు. పార్టీకార్యకర్తల సమావేశం లో టౌన్ కమిటీ లను వార్డ్ కమిటీ లను వేయాలని కోరారు. బహుజన ఉద్యమ బలోపేతం కోసం ప్రజల నుండి విరాళాలు సేకరించాలని కార్యకర్తల ను కోరారు. జనవరి 15 న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ మాయావతి గ 70 వ జన్మదినశీ సందర్భంగా జోన్ స్థాయి లో నిర్మల్ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసే జన్ కళ్యాణ్ కారి దివస్ బహిరంగ సభ కి మంచిర్యాల జిల్లా నుంఛి ఎక్కువ సంఖ్యలో జన సమీకరణ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశం లో జోన్ ఇంచార్జ్ కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్ లు నాగుల కిరణ్ బాబు, దాగం శ్రీనివాస్ లు, రామకృష్ణపూర్ పట్టణ అధ్యక్షులు బొల్లి నరేష్, గాజుల శంకర్, ఎం డి . మాతిన్ ఖాన్, రహీం బాబా, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**నస్పూర్,జనవరి 8 ప్రజా జ్యోతి :** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ పి.రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు ఉపాధి నైపుణ్యాల మెరుగుదల, పరిశ్రమల సంబంధిత నైపుణ్యత, ఉపాధి అవకాశాల కల్పన అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో సి, సిం౦, జావా, పైతాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ ఉ ఆర్), ఇంటర్వ్యూ స్కిల్స్, బూట్ స్ట్రాప్, వెబ్ డెవలప్మెంట్ అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 18- 33 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ఏదేని డిగ్రీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 7989733351 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# మందమర్రి వాసవి క్లబ్ నూతన అధ్యక్షురాలిగా తమ్మిశెట్టి మంజూల ఎన్నిక.

**మందమర్రి, జనవరి 08(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ వాసవి క్లబ్ నూతన అధ్యక్షురాలిగా తమ్మిశెట్టి మంజులను ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా విఉ107 ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం మాలతి, కోశాధికారిగా గంప శ్రీదేవిని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ హాజరై, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. మందమర్రి వాసవి క్లబ్ 2026 సంవత్సరానికి, నూతన కమిటీ సేవలు అందించనుందని నిర్వాహకులు తెలిపారు. అధ్యక్షురాలిగా ఎన్నికైన తమ్మిశెట్టి మంజుల మాట్లాడుతూ, తనపై మరోమారు నమ్మకంతో అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ ద్వారా మహిళా సాధికారత, సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇస్తామని ఆమె పేర్కొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకు సింగరేణి సంపూర్ణ సహకారం

- జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ టి.శ్రీనివాస్
- హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సింగరేణి సేవా సమితి స్టాల్ ప్రారంభం



**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి సంస్థ మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ఉందని, సింగరేణి అందిస్తున్న సహకారంతో మహిళలు స్వయం ఉపాధి బాటలో ముందుకు సాగాలని జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ మరియు సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో ఆయన సింగరేణి సేవాసమితి స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ ను గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీలత శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సేవా సమితి ద్వారా ఫ్యాషన్ డిజైనింగ్, బ్యాగుల తయారీ వంటి పలు రకాల ఉపాధి శిక్షణలు పొందిన మహిళలు అనేకమంది స్వయంగా ఉత్పత్తులు సాధిస్తున్నారన్నారు. వీటిని విక్రయించడం కోసం, మార్కెటింగ్ మెలకువలు తెలుసుకోవడం కోసం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో గత 2 దశాబ్దాలుగా సంస్థ సేవాసమితి ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని నిర్వహిస్తోందని, తద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఎదుగుదలకు సహకరిస్తుందన్నారు. సింగరేణి అందించే సహకారంతో మరింత వ్యాపార అభివృద్ధి సాధించాలని సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీలత శ్రీనివాస్ కోరారు. మందమర్రి, రామగుండం ఏరియాలకు చెందిన మహిళల స్వయం శక్తి యూనిట్ల మహిళలు తయారు చేసిన వస్తువులను ఈ విక్రయ కేంద్రంలో అందుబాటులో ఉంచారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం: కొమరం భీమ్ ఆసిఫాబాద్ అభివృద్ధికి సీఎం భరోసా

డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను
ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 8 ప్రజా జ్యోతి:** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో గురువారం నిర్వహించిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సమావేశానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరై పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆమెను ఆత్మీయంగా పలకరిస్తూ "ఏమమ్మా ప్రెసిడెంట్ గారూ బాగున్నారా?" అని ప్రశ్నించారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా ఆమె పాత్రను గుర్తించిన సీఎం ఆత్మీయ స్వాగతం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. సమావేశం అనంతరం ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా భేటీ అయిన ఆత్రం సుగుణక్క కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల సమర్థ అమలు, రోడ్లు, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనుల వేగవంతం వంటి అంశాలపై సీఎం తో విపులంగా చర్చించారు. జిల్లాలో ప్రజలకు మరింత మేలు చేకూర్చే అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు వినిపించగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. డీసీసీ అధ్యక్షురాలిగా ఆత్రం సుగుణక్క పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తుండటం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ పాలనలో జిల్లాకు మరింత అభివృద్ధి ఖాయమనే నమ్మకాన్ని ఈ భేటీ మరింత బలపరిచిందని నాయకులు వ్యాఖ్యానించారు.

# ఆసుపత్రిలో డాక్టర్లు లేరు

జిల్లా కేంద్రానికి పంపిస్తూ బాధ్యత తప్పించుకుంటున్న వైద్యులు

**కాగజ్ నగర్ రూరల్ : జనవరి 08 (ప్రజా జ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ కి ప్రజలు రోగాల బారిన పడి చికిత్స కోసం వస్తే పట్టించుకునే నాథుడే లేని పరిస్థితి ఉందని సీపీఎం పార్టీ సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ ముంజం ఆనంద్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పేద రోగులకు సరైన వైద్యం అందించకపోవడం తీవ్రంగా ఖండనీయమన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులను జిల్లా కేంద్రంలోని ఇతర వైద్యశాలలకు వెళ్లాలని చెప్పి పంపించేస్తున్నారని, ప్రయాణ ఖర్చులు కూడా లేని పేద రోగులు ఆసుపత్రి ప్రాంగణంలోనే కుప్పకూలుతున్న ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. 108 అంబులెన్స్ సౌకర్యం కూడా సక్రమంగా అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైద్యులు సమయపాలన పాటించకపోవడం, ఆసుపత్రి సిబ్బంది రోగులపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు అనేకసార్లు ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకొని రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరినీ కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.





# ఆరెగూడలో ముగ్గుల పోటీలు, ఆటపాట కార్యక్రమం

పీఎన్ఎం, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు

**కాగజ్ నగర్ రూరల్: జనవరి 08 (ప్రజా జ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఆరెగూడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పీఎన్ఎం, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా ముగ్గుల పోటీలు, ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రకటించి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి సుధాకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు గోగర్ల పావని, జిల్లా కోశాధికారి ఆర్. మహేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేష్, గ్రామ సర్పంచ్ పద్మ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కొమ్ము లక్ష్మినారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పరిష చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రౌతు రవి, గ్రామ పెద్దలు భీమన్‌కార్ గణపతి, అలగం దేవాది తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల హక్కుల కోసం చలో ఇందిరాపార్క్ పోరు దీక్ష

**కాగజ్ నగర్ రూరల్: జనవరి 08 (ప్రజా జ్యోతి):** ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష – చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర అత్యంత కీలకమైందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా కళాకారుల జీవన సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో అర్హులైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాకారుల కన్నీటి బొట్టును తుడిచేందుకు హైదరాబాద్‌లో పోరు దీక్ష నిర్వహిస్తున్నట్లు కొమురం భీమ్ జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డోంగ్రి సంతోష్, జిల్లా అధ్యక్షులు మేడి కార్తీక్, రంటెంకి ప్రభాకర్, దుర్గం సమ్మక్క, కొమురం పవన్ మహాబుషి, దుర్గం రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో గురువారం జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2026 మార్చి నెలలో పదవ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షంచాలని, వంద శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని, ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలన్నారు. తర్వాత జిల్లా కేంద్రంలోని హెటల్ కుందన లో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని, అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏసిజి ఈ. మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి లు పాల్గొన్నారు.

## బౌద్ధుల ప్రతిక పంచశీల జెండా జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా జెండా పండుగ



**వాంకిడి,జనవరి 08(ప్రజాజ్యోతి ):** పంచశీల జెండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బౌద్ధుల ప్రతీకం అని ,ఈ జెండాను 1885లో కొలంబో వేదికగా ఏర్పాటైన ప్రపంచ బౌద్ధుల కమిటీ ఈ జెండాను రూపొందించిందిని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ , సీనియర్ బౌద్ధ ఉపాసకులు భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జేత్వాన్ బౌద్ధ బీహార్లో నిర్వహించిన జెండా పండుగలో పాల్గొని మాట్లాడారు. 1952లో ఈ జెండాను వర్ల్డ్ ఫెల్లోషిప్ ఆఫ్ బుద్ధిస్ట్స్ అంతర్జాతీయ బౌద్ధ జెండాగా ఆమోదించిందిని వారు తెలిపారు. ఈ జెండాలో ఆరు రంగులు ఉన్నాయి. ఒక్కో రంగు ఒక్కో అర్థాన్ని కలిగివుంటాయి. –సారనాథ్ స్థూపం నుండి ప్రేరణ పొందిన ఈ జెండాలోని రంగులు బుద్ధుని బోధనలను సూచిస్తాయి వారు అన్నారు. ఇందులోగల ఆరు రంగులు, నీలం: శాంతి మరియు సహనం, పసుపు: జ్ఞానం మరియు వివేకం,ఎర్ర: శక్తి మరియు ధైర్యం,తెలుపు: పవిత్రత మరియు సత్యం కు నిదర్శనమని, ఆరెంజ్ రంగు భక్తి మరియు విశ్వాసం,కు నిదర్శనమని,అన్ని రంగుల కలయిక బౌద్ధుల ఏకత్వం మరియు సమానత్వం ను చూపుతుందని వారు పేర్కొన్నారు.

పంచశీల జెండా బౌద్ధులకు ఒక ముఖ్యమైన ప్రతీకం, ఇది బుద్ధుని బోధనలను మరియు బౌద్ధుల ఏకత్వాన్ని సూచిస్తుంది కార్యక్రమంలో పాల్గొన సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, అంబేడ్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం,సునీల్ కుమార్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే,కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే ,రాజేశ్వర్ ఉప్రే, నాయకులు దుర్గం ప్రశాంత్ విఠల్ సార్,సురేష్ ,పొచాలు,వివేక్ నారాయణన్, భీమ్ రావు ,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టిపిపీ పనులపై సింగరేణి డైరెక్టర్ తిరుమలరావు సమీక్ష

**జైపూర్, జనవరి 8 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని సింగరేణి విధ్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపీ)ను సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో 1,800 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మాణంలో ఉన్న మూడో యూనిట్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మూడో యూనిట్ నిర్మాణ పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తూ నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఎస్టిపిపీలో చేపట్టనున్న సోలార్ ప్లాంట్ విస్తరణ పనులపై కూడా సమీక్ష నిర్వహించారు. సోలార్ విస్తరణకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభించి, వాటి పురోగతిని నిరంతరం పై అధికారులకు నివేదించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్టిపిపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. చిరంజీవి,జీఎం ఎం. నరసింహారావు,జీఎం(పీసీఎస్ ఓ అండ్ ఎం)ఎం. మదన్‌మోహన్,జీఎం(సోలార్) సీతారాం,డైరెక్టర్‌కు ఎస్ఓ శేఖర్, ఏజీఎం (సోలార్)ఎస్. శ్రీనివాస్,డీజీఎం పంతుల, డీజీఎం (ఎన్విరాన్‌మెంట్) వాసుదేవమూర్తి, డీజీఎం(పర్సనల్) కిరణ్‌బాబు,మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి తదితర అధికారులు పాల్గొన్నారు.

## కెరమేరి గ్రామపంచాయతీ చెడిపోయిన బోర్‌వెల్‌కు మరమ్మత్తులు

**కెరమేరి, జనవరి 08 (ప్రజాజ్యోతి):** కెరమేరి మండలంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టంగా చెబుతున్న నూతన సర్పంచ్ పెందుర్ అనద్ రావు మండల కేంద్రంలోని చెడిపోయిన బోర్‌వెల్‌కు మరమ్మత్తు పనులు చేపట్టారు. దీర్ఘకాలంగా పనిచేయని బోర్‌వెల్ కారణంగా ఆ ప్రాంత ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటుండగా, దీనిపై స్పందించిన గ్రామపంచాయతీ తక్షణమే చర్యలు తీసుకుంటు. సర్పంచ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మరమ్మత్తు పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మండలం లొని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే గ్రామపంచాయతీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నూతన సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తామని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా పంచాయతీ వెంటనే స్పందించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తామని అన్నారు. అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు తావులేకుండా అందరికీ సమాన న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు కొనసాగుతుండటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఇంద్రవెల్లి లో అంతర్రాష్ట్ర గం జాయి రాకెట్ గుట్టురట్టు

ఆరుగురు అంతరాష్ట్ర గంజా యి రవాణా ముఠా సభ్యుల అరెస్ట్

5 కేజీల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం

ఏడుగురిపై ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు

గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్న జిల్లా పోలీసులు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్ర మ రవాణా, విక్రయాలను పూ ర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీ సులు నిరంతర నిఘా కొనసా గిస్తూ, ప్రత్యేక ఆపరేషన్ నిర్వ హించారు. 7న మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం మేర కు, ఇంద్రవెల్లి మండలంలోని శ్మశానవాటిక ప్రాంతం సమీ పంలో మూడు ద్విచక్ర వాహ నాలపై గంజాయి తరలిస్తున్న ట్లు గుర్తించి, ఉన్నతాధికారుల అనుమతితో పంచనామా, సా క్షుల సమక్షంలో వాహనాల త నిఖీలు చేపట్టారు. తనిఖీల్లో వేర్వేరు రంగుల సంచులు, జ్యూట్ బ్యాగ్‌లలో దాచిన మొ త్తం 5.231 కిలోల డ్రై గంజా యిను స్వాధీనం చేసుకున్నా రు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.1,30,00 0/ గా అంచనా వేయబడింది. ప్రాథమిక విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, బన్సీ సంతో ష్ (రూఫ్‌సింగ్ తండా, ఇంద్రవె ల్లి) జవాడే శంకర్ (దస్నాపూర్, ఇంద్రవెల్లి) స్థానికంగా గంజా యి విక్రయాల ఏర్పాట్లు చే స్తూ, అవసరమైన సరఫరా కో సం ఇతరులతో సంబంధాలు కొనసాగించారు. ఈ క్రమంలో సయేద్ సబీర్ (జైనూర్ మం డలం) గంజాయి కొనుగోలుఉ విక్రయాలకు మధ్యవర్తిగా వ్య వహరిస్తూ, రవాణా సమయా లు, ప్రదేశాలను ఖరారు చేయ డంలో కీలక పాత్ర పోషించా డు. అబ్రశ్రీ షేక్ ఖాజా (భీమనగర్, ఇంద్రవెల్లి) తన వ్యాపార పరి చయాలను ఉపయోగించి గం జాయి నిల్వలు దాచడం, విక్ర యాలకు సహకరించినట్లు వి చారణలో తేలింది. అంత ర్రా ష్ట్రంగా గంజాయి సరఫరా కో సం మహారాష్ట్రకు చెందిన గిరీ ష్ విట్టల్, షేక్ ఇర్షాద్ షరీఫ్ (అహ్మద్‌నగర్ జిల్లా) ముందు గానే స్థానిక నిందితులతో మొ బైల్ ఫోన్ల ద్వారా సంప్రదింపు లు జరిపి, గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి అధిక ధరకు విక్రయించే ప్రణాళిక రూపొందించారు. పోలీసుల తనిఖీల నుంచి తప్పించు కు నేందుకు ఈ గ్యాంగ్ ద్విచక్ర వాహనాలపై చిన్న పరిమాణా ల్లో గంజాయి తరలించే పద్ధతి ని అనుసరించింది. అయితే, ఇంద్రవెల్లి పోలీసులు గత కొద్ది రోజులుగా అనుమానాస్పద కదలికలపై నిఘా పెంచి, ఖచ్చి తమైన సమాచారం సేకరించి సరైన సమయంలో దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. నిందితుల మొబైల్ ఫోన్ల పరి శీలనలో గంజాయి కొనుగో లుఉవిక్రయాలకు సంబంధించి న కాల్ రికార్డులు, సందేశాలు లభించడంతో పాటు, మరికొం దరు వ్యక్తుల ప్రమేయంపై కీల క ఆధారాలు వెలుగులోకి వ చ్చాయి. గంజాయి మూలాలు, డబ్బు లావాదేవీలు, సరఫరా నెట్‌వర్క్‌పై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

**కేసుకు సంబంధించిన కీలక అంశాలు:**

నిందితులు గత ఏడాది కా లంగా గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇంద్ర వెల్లి మండలంతో పాటు ఇతర ప్రాంతాల్లో అధిక ధరకు విక్ర యిస్తూ అక్రమ లాభాలు ఆర్జి స్తున్నట్లు విచారణలో అంగీ కరించారు. ఈ గ్యాంగ్‌లో స్థానిక వ్యక్తులతో పాటు మహారాష్ట్ర కు చెందిన నిందితులు కూడా ఉండటంతో ఇది అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠాగా పోలీసులు నిర్ధారించారు. గం జాయి కొనుగోలు, విక్రయాల కు సంబంధించిన లావాదేవీల్లో నగదు, మొబైల్ ఫోన్ల ద్వారా సంప్రదింపులు సాగుతున్నట్లు ఆధారాలు లభించాయి. స్వా ధీనం చేసిన గంజాయిని పం చనామా సాక్షుల సమక్షంలో తూకం వేసి, ముద్రవేసి మలా? నాలో భద్రపరిచారు.

# ఆదివాసీలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి)** మారుమూల ఆదివాసి గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగు పర చాలని గురువారం ఇంద్రవెల్లి మండలం పట్నగూడ గ్రామం నందు ఏర్పాటుచేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. మొదటగా జిల్లా ఎస్పీ, ఉట్నూర్ అదనపు ఎస్పీ లకు ఆదివాసీలు డప్పు వాయిద్యాల నడుమ, సాంప్ర దాయాలతో స్వాగతం పలి కారు. తదుపరి దుప్పట్ల పం పిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసి ప్రజ లు చదువుపై ప్రాధాన్యత కేటా యించి ప్రభుత్వ, ప్రైవేటు ఉ ద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షం చారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బా రిన పడకుండా, చదువుపై దృ ష్టి సారించి ఉన్నత చదువుల ను అభ్యసించి, తమ కుటుం బాల అభివృద్ధికి పాటుప డా లని ఆకాంక్షించారు. గంజాయి పండించడం, సేవించడం, అ మ్మడం లాంటి వాటికి దూరం గా ఉండాలని కోరుకున్నారు. యువత వ్యసనాల బారినబడి తమ భవిష్యత్తును కోల్పో కుం డా వాటికి దూరంగా ఉండాల ని తెలియజేశారు. దుప్పట్లు పంపిణి కార్యక్రమంలో ముత్తు నూర్, మండపల్లి, కిన్నెర బి క్కు తాండ, శంకర్ గూడ, మ ల్లాపూర్, తుమ్మగూడ, దాదా పు 8 గ్రామాల ప్రజలు పాల్గొని దుప్పట్ల ను తీసుకున్నారని తెలిపారు. ఆదివాసిలు అన్ని ర కాలుగా అభివృద్ధి చెంది ఉన్న త స్థానాలకు ఎదగాలని కోరు కుంటూ గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అదేవిధంగా డయ ల్ 100 యొక్క ప్రాముఖ్యత ను తెలియజేసి ఎలాంటి సమా చారం ఉన్న డయల్ 100 ద్వా రా పోలీసులకు తెలియజేయా లన్నారు. ముఖ్యంగా బాల్యవి వాహాలను నిర్వహించకుండా ఉండాలని తెలిపారు. బాబాల ను, ఫకీర్లను, మంత్రగాళ్లను న మ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వై ద్యులను సంప్రదించి వైద్య స హాయం పొందాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశా లు కల్పించాలని హైదరాబాద్ మరియు వరంగల్ లాంటి నగ రాలలో ఉద్యోగం వచ్చే విధం గా త్వరలోనే జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పెద్ద ఎత్తు న యువత పాల్గొని విజయ వంతం చేయాలని తెలిపారు. కొడుకును కూతురును ఒకే వి ధంగా చూస్తూ సమాన విద్య అవకాశాలను ఇస్తూ ప్రోత్స హించాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఉ ట్నూరు సిఐ ఎం ప్రసాద్, ఇంద్ర వెల్లి ఎస్ఐ ఈ సాయన్న, నూ తనంగా ఎంపికైన సర్పంచులు, గ్రామ పటేల్, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.




# ఐపీ స్టేడియంలో ఘనంగా ప తంగుల పండుగ

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐపీ స్టేడియంలో పతంగుల పండుగను ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది ఆనందం, ఐక్యతకు ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సంతోషంగా, భద్రంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల భద్రత దృష్ట్యా కాగితపు పతంగులను మాత్రమే వినియోగించాలని, మాంజకు బదులుగా కాటన్ దారాన్ని ఉపయోగించాలని ఆమె పిలుపునిచ్చారు. మాంజ వలన పక్షులకు, ప్రజలకు కలిగే ప్రమాదాలను గుర్తించి అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సంప్రదాయ పండుగలను బాధ్యతాయుతంగా జరుపుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు పర్యావరణ హిత చర్యలను అలవర్చుకోవాలని, భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వసతిగృహ విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లగాట్ లో చలి దుప్పట్ల పం పిణీ



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం భీంపూర్ మండలంలోని గొల్ల గాట్ గ్రామంలో గురువారం చ లి దుప్పట్లు పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్యామల దేవి, అసి స్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా ముఖ్య అతిథులుగా హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధి కారులు మాట్లాడుతూ, చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పేదలు, వృద్ధులు ఎలాంటి ఇ బ్బందులు పడకుండా ప్రభు త్వం తగిన చర్యలు చేపడు తోందని తెలిపారు. అవసర మై న ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మనోహర్ రావు, ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలను వినియోగించుకోవాలి



**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలను వినియోగించుకోవాలని, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముల్కల బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, సామాజిక భద్రత, ఇతర పథకాలపై బ్యాంకు వినియోగదారులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమాల అంశాలపై శివ కళాబృందం కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకునేలా నిర్వహించారు. ఈ సందర్భంగా. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల వారు సంవత్సరానికి 436 ప్రీమియం చెల్లిస్తే, ప్రమాదం, కరెంట్ షాక్, పాముకాటు లేదా సహజ మరణం సంభవించినట్లయితే 2 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా పతకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రీ-కే వైసీ ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై జాగ్రత్తల గురించి అవగాహనను కల్పించారు. కళాజాత బృందం పాటలు, మ్యాజిక్ షో ద్వారా ఈ అంశాలను సులభంగా ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృంద సభ్యులు శివ, బ్యాంకు సిబ్బంది ఆర్ దత్తయ్య , ఫీల్డ్ ఆఫీసర్ సార్ అకౌంటెంట్ సి ఫ్ ల్ కౌన్సిలర్ రవళి, మానస , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన వార్డుల్లో రిజర్వేషన్లు కేటాయించాలి



**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** జనాభా ప్రాతిపదికన వార్డుల్లో రిజర్వేషన్లు కేటాయించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు .మున్సిపల్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ , ఇతర మున్సిపాలిటీల్లో వార్డుల్లో ఉన్న జనాభా, కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించాలని అలాగే ముసాయిదా ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సవరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో కార్పొరేషన్, ఇతర మున్సిపాలిటీల్లో జనాభా ప్రాతిపదికన వార్డుల్లో రిజర్వేషన్లు కేటాయించాలని అదే విధంగా ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ పురపాలిక చట్టం 2019 ప్రకారం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, మోతె సుజాత, బియ్యాల సతీష్ రావు, బోయిని దేవేందర్, సమ్రాజ్ రమేష్, మద్ది సుమన్ , తదితరులు పాల్గొన్నారు.



హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ రూ.15 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ప్రాధాన్యత, క్రమశిక్షణ, మంచి అలవాట్లపై ఎస్పి సూచనలు

**ఆసిఫాబాద్, జనవరి 08 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం, మర్లవాయి గ్రామంలో ఆదివాసీ ఆత్మబంధువు కే.శే. ప్రొఫెసర్ హైమెండార్ఫ్ ఒ బెట్టి ఎలిజబెత్ దంపతుల 39వ వార్షికోత్సవ (చలో మార్లవాయి) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నితికా పంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మర్లవాయి గ్రామాన్ని సందర్శించి, హైమెండార్ఫ్ మ్యూజియంను పరిశీలించారు. ఆదివాసీల జీవన విధానం, సంప్రదాయాలు, సంస్కృతి, అలాగే హైమెండార్ఫ్ దంపతులు ఆదివాసీ సమాజానికి అందించిన సేవల గురించి అవగాహన పొందారు.

## శ్యామ్ నాయక్‌ను శాలువాతో సన్మానించిన ఖమన గ్రామ ఉప సర్పంచ్



**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 8 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్ నాయక్ అన్న గారిని ఖమన గ్రామ ఉప సర్పంచ్ లోబడే లాహుకుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోబడే లాహుకుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ విధానాలను గ్రామస్థాయిలో అమలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఖమన గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తరపున తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. అలాగే ఖమన గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొని శ్యామ్ నాయక్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమన గ్రామ అభివృద్ధిపై నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను

- పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ కే.సంపత్ కుమార్, మంచిర్యాల సిఐ ప్రమోద్ లు

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, తెలంగాణ హైదరాబాదు అధికారుల ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్, మంచిర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రమోద్ లు గురువారం పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల డివిజన్ 1 నుంచి 60 వరకు ఏర్పాటు చేసే పోలీస్ స్టేషన్లను వారు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బి సంపత్, మున్సిపల్ ఇంజనీర్ ఎస్ రాజేందర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బి శ్యాంసుందర్ లతో కలిసి పోలీస్ స్టేషన్లను పరిశీలించడం జరిగింది. పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలకు కావలసిన వసతులపై మున్సిపల్ కమిషనర్ కే. సంపత్ కుమార్ ఈ సందర్భంగా అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏమైనా సమస్యాత్మకమైన పోలీస్ స్టేషన్లో ఉంటే వాటిని గుర్తించి వాటిలో ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోబడతాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ తెలిపారు.

## సింగరేణి ఆసుపత్రులలో స్పెషలిస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు

- పెద్ద సంఖ్యలో హాజరైన అభ్యర్థులు
- మొత్తం 9 స్పెషలిస్ట్ విభాగాలలో 32 మంది వైద్య నిపుణుల నియామకం కోసం ఇంటర్వ్యూలు

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం కోసం యాజమాన్యం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురు, శుక్రవారాల్లో డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు సారథ్యంలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను గుర్తించి వీటి భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. గురువారం జనరల్ సర్జన్ 4 పోస్టులు, గైనకాలజిస్ట్ 7 పోస్టులు, పిడియాట్రీషియన్ 4, చెస్ట్ ఫిజీషియన్ 3 పోస్టులు, ఈ ఎన్ టి సర్జన్ 2 పోస్టులకు ఇంటర్వ్యూలను జరిపారు. ఈ పోస్టులకు 74 మంది అభ్యర్థులు హాజరయ్యారు. శుక్రవారం మరో నాలుగు విభాగాలలో అనస్థిటిస్ట్-7, పాథలజిస్ట్-1, హెల్త్ ఆఫీసర్-3, సైకియాట్రిస్ట్-1 పోస్టులకు ఇంటర్వ్యూలు జరపనున్నారు. సీనియర్ ప్రభుత్వ వైద్య నిపుణుల బృందం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. ఇందులో జి.ఎం పర్సనల్ ఈఈ, రిక్రూట్మెంట్ సెల్ మురళీధర్ రావు, సీఎంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్ల పాటు పాలించే నూతన సర్పంచ్ ల పాలనపై పేదల ఆశలు

**గతంలో గ్రామాలకు కనీస సమస్యలు తీర్చే వారు కరువయ్యారా**

**నూతన సర్పంచ్ లను యువకుల కలయిక**



**ఆసిఫాబాద్,జనవరి 08 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో నూతనంగా మొదటి విడత స్థానిక సర్పంచ్ ఎలక్షన్ లో గెలుపొందిన నూతన సర్పంచ్ లను పలుయువకుల కలయిక సందడి నెలకొంది. అర్లి గ్రామానికి చెందిన వసాకే పురుషోత్తం బంబారా, సరండి మేజర్ గ్రామపంచాయతీల ఇటీవల గెలిచిన సర్పంచ్ లను ఆయనతో పలు యువకులు ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపుతున్నారు. తమ గ్రామాన్ని, గ్రామపంచాయతీని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షస్తున్నారు. ఇకనైనా నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపాలని కోరుతున్నారు. గెలుపొందిన నూతన సర్పంచ్ లు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నా సందర్భంగా వారితో యువకుల కలయిక సంబరంగా మారుతుంది. కలయికతో నూతన సర్పంచ్ లు యువకులకు,ప్రజలకు బరోసాన్ని కల్పిస్తున్నారు. ప్రేమ భావ జలంతో మెలగాలని పలువురు పేర్కొంటున్నారు. జిల్లాలో 335 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాలోని మొత్తం 15 మండలాల్లో మొత్తం 3,53,895 ఓటర్లు, 1,76,606 పురుషులు, 1,77,269 మహిళలు ఇతరులున్నారు. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. అభివృద్ధిపై దృష్టి సారించే వారినే ఎన్నుకున్నట్లు ఓటర్లు చెబుతున్నారు. పార్టీలు, కుల, మత బేధాలు లేకుండా పని చేస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంటుందంటున్నారు. ఐదేళ్ల పాటు పాలించే వ్యక్తి సర్పంచ్ తమకు అన్నివిధాలుగా కుటుంబ పెద్దగా బేధాలు దుర్భిద్ది లేకుండా ఉండాలని తమ విధులను నిర్వహించాలని గ్రామపంచాయతీ ప్రజలు ఆశిస్తున్నారు. నూతన సర్పంచ్ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని,ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించేలా చూసినప్పుడే నిజమైన నాయకుడని భావిస్తున్నారు. స్థానికంగా ఉండే పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు,చదువుకుంటున్న విధ్యార్థులకు,చదువు పూర్తయిన నిరుద్యోగులకు, ఉద్యోగావకాశాలు, ఉన్నత విద్య చదివించేందుకు దిశా నిర్దేశం చేయించాలంటున్నారు. ప్రతి ఒక్కరూ చదువుకునేలా దారులు చూపించా లంటున్నారు. ఎళ్లతరబడి పంచాయతీలతో పాటు వాటి అను బంధ గ్రామాలకు కనీస సమస్యలు తీర్చే వారు కరువయ్యారని వాపోయారు. గెలిపించిన సర్పంచ్ లు తమ ఆస్తులు పెంచుకోవడంలోనే నిమగ్నం కావడంతో ప్రజల సమస్యలను, ప్రభుత్వ పథకాలన్నీ పేదల దరికి చెరలేదని సంకోసించారు. అర్హులకు అందించడంలో చాలా చోట్ల విఫలమయ్యారని ఆరోపించారు.ఇకనైనా నూతన సర్పంచ్ లు గ్రామానికి తగిన న్యాయం చేస్తారా లేదా అనేది ప్రజల్లో భావజాలాన్ని పెంచేలా నమ్మకంగా అభివృద్ధి పనులు నూతన సర్పంచ్ లు చేయాలని కోరారు. పల్లె యువతకు విద్య పరంగా అంతగా అవగాహన లేక రోడ్డుపై, నిరషేయులుగా మిగిలిపోతున్నారు. చదువుకునేందుకు స్థోమత ఉండదు వారు బతకడమే అగమ్యగోచరంగా అన్న విదంగా నిరుద్యోగుల తల్లిదండ్రుల బతుకు దెరువులు ఉంటాయి. కొందరు చదుకుని ఎంతో టాలెంట్.. జ్ఞాపకశక్తి, తెలంగాణ ను పాలించే సత్తా ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనకబడి ఉన్నామని అమ్మానాన్నలకు భారంగా మారి ఆత్మహత్యలు ఉద్యోగావకాశాలు లేక ప్రేమలు, షికారులు అంటు యువత ఆగం అవుతున్నారు.ముందుగా ఇవన్నీ నిరుపేదల బతుకులు మారాలంటే ఎన్నుకున్న నూతన సర్పంచ్ దయచూపాలని పేదలకు అన్ని విధాలా న్యాయం చేస్తేనే సాధ్యం, పేద,మధ్యతరగతి వారి పిల్లల భవిష్యత్తు కు ఓ దారి చూపితే వచ్చే ఎన్నికల్లో తమను పేదలు గుండెల్లో ఉంచుతామని తెలిపారు. మరి పేదల బతుకులు, అభివృద్ధి ఏవిధంగా ఉంటుందనేది ఈ ఏదేళ్ల పాలనలో నూతన సర్పంచ్ ల ఎలా చేస్తారనేది ప్రశ్నార్థకంగా,ఛాలెంజ్ గా మారింది.పుట్టిన నుంచి సర్పంచ్ అంటే ఇప్పటికి కొంతమందికి తెలియదు కానీ ఇప్పుడు సర్పంచ్ అంటే తెలియని వాళ్ళు సైతం ఆ సర్పంచ్ పదవిని దక్కించుకుని ఎన్నికయ్యారు. ఓటర్లు వారికే పట్టం కట్టారు. మరి పట్టం కట్టిన ఓటర్ల బతుకులు కూసింత అయిన నూతన సర్పంచ్ లు మార్చాలని అభివృద్ధిలో ముందుండలని కోరుకుందాం.నూతన పరిపాలనపై గెలిపించిన ప్రజల ఆశల పై ప్రత్యేక కథనంతో మరో సంచికలో మీ ప్రజాజ్యోతి లో!.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షభం

**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సింగరేణి తీవ్ర ఆర్థిక సంక్షభంలో ఉన్నదని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు శ పి. మాధవ నాయక్ విమర్శించారు. బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు . ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు పి. మాధవ నాయక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సింగరేణి సంస్థకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కేవలం బొగ్గు బకాయిలు 20 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని, అలాగే విద్యుత్ బకాయిలు 30 వేల కోట్లు, మొత్తం బకాయిలు ప్రస్తుతం 50 వేల కోట్లకు చేరుకోవడం అత్యంత ఆందోళనకరమైన విషయమని అన్నారు. సింగరేణిలో నిత్యావసర ఆర్థిక లావాదేవీల నిర్వహణకే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని, ఈ ఆర్థిక సంక్షభం కారణంగా కొత్త డంపర్లు, డోజర్లు, హాలర్లు తదితర ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడిందని , ఫలితంగా అనేక కీలక పనులను ప్రైవేటీకరణకు అప్పగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 50 శాతం కంటే ఎక్కువ భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వ జెన్కో సంస్థకు సరఫరా చేస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొనుగోలు చేసిన బొగ్గుకు సంబంధించిన చెల్లింపులు చేయకపోవడం వల్లే ఈ ఘోర ఆర్థిక సంక్షభం తలెత్తిందన్నారు. ఈ పరిస్థితిని కార్మికులు, అధికారులు అందరూ సమగ్రంగా గ్రహించి, రాష్ట్ర ప్రభుత్వంపై ఐక్య పోరాటం చేయకపోతే సింగరేణి సంస్థను రక్షించడం అత్యంత కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. ఇప్పటివరకు సింగరేణిలో పనిచేస్తున్న అధికారులకు పీఆర్‌పీ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటివరకు క్యాలెండర్లు కూడా పంపిణీ చేయకపోవడం చూస్తుంటే, సింగరేణి సంస్థను 'వెంటిలేటర్‌పై కొనసాగుతున్న' పరిస్థితిలో ఉన్నట్టుగా కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.





**నెట్ బాల్ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు..**

**మందమర్రి, జనవరి 08(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పట్టణ సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. మంగళవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన రాంటెంకి అశ్వద్, బెల్లం మనస్వి లను సిఐ అభినందించారు. ఈ సందర్భంగా సి.ఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జిల్లాకు పేరు తేవాలని అన్నారు. పాఠశాల డైరెక్టర్ రాం వేణు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గుణవతి, సిబ్బంది తిరుమల, బద్రి, గణేష్, శ్రీజ, షరీనా, శివాని, స్పందన పాల్గొన్నారు.

# ఆలస్యం కాకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలు అందిస్తాం..

**మందమర్రి, జనవరి 08(ప్రజాజ్యోతి):** మందమర్రి జాప్యం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ డాక్టర్ కే.గోవర్ధన్ అన్నారు. గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కే. గోవర్ధన్ మాట్లాడుతూ సీ.ఎం.పి.ఎఫ్. పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. కొత్తగా సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్ధతిని తీసుకువచ్చామని అన్నారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని అన్నారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చు అని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 375 రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ (ఫార్మర్ ఌ సర్వైవర్) సెటిల్మెంట్ కాపీలను సంబంధిత అధికారులకు డాక్టర్ కే.గోవర్ధన్ అందచేశారు. ఈ సమావేశంలో ఏరియా డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎస్. శ్రీనివాస రావు, ఎస్.ఎస్.ఓ,లు కే.వరప్రసాద్, ఏ.రాఘవేంద్ర, కే.వెంకటరెడ్డి, అన్ని గనుల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నువ్వే తుడూమ్ ఖాన్ ఉన్నవా.. నాటకాలు చేస్తే...?





**అడిగితే నోరు ముసుకో నాగురించి తెలుసుకో!**

**వాంకిడి వారపు సంతలో వ్యాపారుల కష్టాలు వర్ణనాతీతం**

**ఆసిఫాబాద్, జనవరి 08 (ప్రజాజ్యోతి):** ఎండాకాలం, కాదు వానాకాలం కాదు చలి కాలం కాదు ఏ కాలం అయిన వాంకిడి వారసంతలో మాత్రం ఒకటే కాలంలో కొట్టుమిట్టాడుతుంది. అదే సదుపాయాలు లేని కాలపు రోజుల్లోనే,ఎంట్రీ నుంచి మొదలు పెడితే అంతా తీవ్ర అసౌకర్యాలే వ్యాపారులకు, కొనుగోలు దారులకు యమా పాశంగా పట్టి పీడిస్తుంది. ప్రతి గురువారం వారసంతలో వ్యాపారుల,కొనుగోలు దారుల నిరంతర ఇబ్బందులు ప్రజాజ్యోతి పత్రికలో:-సుదూర ప్రాంతాల నుంచి పొట్ట కూటి కుటుంబ పోషణ కోసమని కొందరు, మరి కొందరు ఇదే వ్యాపారాన్ని నమ్ముకుని బతుకుతున్న వారికి వారసంతలో కష్టాలు తప్పడం లేదంటున్నారు. రూపాయి తక్కువైనా గుత్తేదారు వదలరని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సౌకర్యాలు కల్పించాలని అడిగితే నువ్వే తుడూమ్ ఖాన్ ఉన్నవా.. నాటకాలు చేస్తే మరో సంతకు వస్తే కూర్చోనియ్యనని అంటరని వ్యాపారులు తమ గుండెల్లోని బాధలను చెప్పుకోలేక చెబితే తమని మళ్ళీ కూర్చో నియ్యారని భయపడుతున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గుత్తేదారు వసూలు చేసేటప్పుడు డబ్బులు తీసుకుని తిరిగి రశీదు ఇవ్వరని, అడిగితే నోరు ముసుకో నాగురించి తెలుసుకో అంటారని భయపడ్డారు. వాంకిడి వారసంతలో వ్యాపారులు కనీసం కూర్చోడానికి గద్దెలు లేక నేలపైనే కూర్చొని విక్రయాలు జరుపుతున్నమని వాపోతున్నారు. గద్దెలు, షెడ్లు ఏర్పాటు చేయకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. వానలు పడ్డప్పుడు ఒక్కోసారి బురదలోనే కూర్చోవాల్సిన దారుణ పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాగ్రిపై దుమ్ము, దూళి పడి సామగ్రి పూర్తిగా చెడిపోతోందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. వార సంతకు గుత్తేదారు షెడ్లకు ఒక్కొట్టి చొప్పున 60రూ నుంచి 170 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. లక్షల వరకు ఆదాయం వస్తోందని, సౌకర్యాల ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఏ మాత్రం సదుపాయాలు కల్పించడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో వారసంతకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నామన్నారు. సంతలో వ్యాపారులకు కనీసం షెడ్లు లేక కర్రలకు కవర్లు కట్టి వ్యాపారాలు ఏళ్ల ధిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు నిత్యావసర సరకులు, కూరగాయాలు కొనుగోలు చేయడానికి వారసంతకు భారీగా గురువారం నాడు వస్తుంటారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికి కూడా బురద నాట్యం చేస్తుందన్నారు. నిత్యవసర సరుకులు, కూరగాయాలు కొనుగోలు చేసేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. వర్షాకాలంలో వ్యాపారులు, ప్రజలు తడుస్తూ క్రయవిక్రయాలు చేయాల్సి దారుణ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రతి సంవత్సరం సంతవేలం పాటలో రూ. లక్షలవరకు ఆదాయం వస్తున్నా వారసంతలో సదుపాయాలు కల్పించకపోవడంపై వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వారసంతలో సదుపాయాలు కాల్పించాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.

# చిన్నగూడ గ్రామంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎస్ఐ మధుకర్

**నిషేధిత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన**



**కెరమేరి, జనవరి 8 (ప్రజా జ్యోతి):** కెరమేరి మండల కేంద్రంలోని కేస్లాగూడ గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నగూడ గ్రామంలో స్థానిక ఎస్ఐ మధుకర్ మరియు పోలీస్ బృందం ఆదిమ గిరిజనులు, నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుకర్ మాట్లాడుతూ, అడవిని నమ్ముతున్న ప్రజలు అక్కడి దేవతలకు పూజ చేస్తూ, బయట ప్రపంచం నుంచి కొంత దూరంగా ఉంటారు అని తెలిపారు. అదనంగా, అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలకు పోలీసులు సానుకూలంగా అండగా ఉంటారని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పంత్ గారి సౌజన్యంతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులు, నిషేధిత మాదక ద్రవ్యాలవలన కలిగే నష్టాలను అర్థం చేసుకోవాలని, ముఖ్యంగా గంజాయికి దూరంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు. అలాగే, నిషేధిత మాదక ద్రవ్యాల విషయాలను పోలీసులకి సమాచారం అందించమని తెలిపారు. దఈ కార్యక్రమం ద్వారా స్థానిక వర్గాల్లో పోలీస్-ప్రజా సమన్వయం పెరుగుతుందని, ప్రజల సంక్షమానికి సంబంధించి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, కేస్లాగుడ గ్రామ యూత్ సభ్యులు కొమురం సంపత్, కిన్నక జ్యోతిరాం, కోవ రవి, మరియు మండల పోలిసు కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు



# ప్రోటోకాల్ లేకుండా ప్రభుత్వ పనులను ప్రారంభించడంపై ఫిర్యాదు

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 8 ప్రజా జ్యోతి:** పట్టణంలోని జంకాపూర్, ఆర్.ఆర్. కాలనీ, దస్నాపూర్ ప్రాంతాల్లో పలు ప్రభుత్వ పనులను ఎలాంటి అధికారిక ప్రోటోకాల్ లేకుండా ప్రారంభించడంపై ఆందోళన వ్యక్తమైంది. ఈ ఘటనకు సంబంధించి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి గురువారం ఫిర్యాదు చేయబడింది. ఫిర్యాదు దాఖలు చేసిన వారు, ప్రోటోకాల్ ఉల్లంఘన చేసిన ఈ కార్యకలాపాలపై పూర్తి విచారణ చేపట్టి సంబంధితులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు ప్రకారం, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొని, కొబ్బరికాయలు కొట్టి పలు ప్రభుత్వ పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హైమద్, నాయకులు ని సార్, దూడల అశోక్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఈ ఫిర్యాదును దృష్టిలో ఉంచుకుని తదుపరి విచారణ చేపట్టనున్నట్లు సూచిస్తున్నారు.

# క్షత్రస్థాయి లో విద్యుత్ సమస్యల పరిష్కారం

**ప్రజా బాట కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సబ్ ఇంజనీర్ మీనా సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ ప్రశాంత్, వార్డ్ మెంబర్లు**

**జనవరి 8, సిర్పూర్(టి) నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ మీనా, సర్పంచ్ ఓడ్డెట్టి నాగమణి, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, వాట్ మెంబర్లు ముక్రం హుస్సేన్, అస్లాంబిన్ అబ్దుల్లా, బనర్కర్ సాయి, విద్యుత్ సిబ్బంది, నాయకులు ఒడ్డేటి నానయ్య, సయ్యద్ మోఈజ్ ఆలీ,అమీన్ ఉద్దీన్, ముక్కా కిషోర్, పంచాయతీ సెక్రెటరీ తిరుపతి లతో కలిసి నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ సర్కిల్, కాగజ్నగర్ డివిజన్, కౌటాల సబ్ డివిజన్, సిర్పూర్ (టి) సెక్షన్ లో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు రాకుండ ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా బాట కార్యక్రమం మొదలు పెట్టింది. అందులో భాగంగా సిర్పూర్ (టి)లో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ సమస్యల పరిష్కార కార్యక్రమాలు జరిగినవి. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి, ఉపసర్పంచ్ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యుత్ సంబంధిత వివిధ సమస్యల గురించి విద్యుత్ అధికారులకు తెలిపినారు. ఈ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి విద్యుత్ ఎలాంటి విద్యుత్ సమస్యలైన పరిష్కరించడానికి ముందుంటామని అన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అన్నారు. ఎలాంటి విద్యుత్ సమస్యలైన అతి త్వరగా పరిష్కారం చేస్తామని హామి ఇవ్వడం జరిగింది.



# సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి, డైరెక్టర్ ఫైనాన్స్ లేక కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదు

- రాష్ట్ర ప్రభుత్వం 47 వేల కోట్ల బకాయిలను వెంటనే సింగరేణి కి చెల్లించాలి
- కొత్త గనులు వస్తనే సింగరేణి కి మనుగడ
- గుర్తింపు కాలపరిమితి సెప్టెంబర్ 2026 వరకు ఉన్నది
- గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు



**మంచిర్యాల, 8, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి, డైరెక్టర్ ఫైనాన్స్ లేక కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం 47 వేల కోట్ల బకాయిలను వెంటనే సింగరేణి కి చెల్లించాలని, కొత్త గనులు వస్తనే సింగరేణి కి మనుగడ అని వారు అన్నారు .ప్రెస్ క్లబ్ లో వారు గురువారం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మారుపేర్లు, విజిలెన్స్ కేసులు, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్ పై ఇన్ కం టాక్స్ చెల్లింపు సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు . గుర్తింపు సంఘం కాలపరిమితి సెప్టెంబర్ 2026 వరకు ఉన్నదని, కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు .సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి గా డిమాండ్ చేశారు. సింగరేణి కి చెందిన బొగ్గు, విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన విద్యుత్ సంస్థలు వాడుకొని 47 వేల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారని, వాటిని ఇంత వరకు సింగరేణికి చెల్లించక పోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. దీనివల్ల సంస్థ లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోయాయని, ముఖ్యంగా కార్మికుల కు ప్రతి నెలా వేతనాలు చెల్లింపులకు సంస్థ బ్యాంకు నుండి అప్పులు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. సంస్థ లో యంత్రాలు పాత బడి మూలకు పడుతున్నాయని, డబ్బులు లేక కొత్త మిషనరీ కొనుగోలు చేయడం లేదని, దీని వల్ల పాత యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సంస్థ కు కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, లేకుంటే సంస్థ భవిష్యత్తులో కొనసాగడం కష్టమని, కొత్త గనులు ప్రైవేటు కు ఇవ్వకుండా సింగరేణి కి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సంస్థ కు శాశ్వత మైన సి అండ్ ఎండి ని మరియు డైరెక్టర్ ఫైనాన్స్ ను నియమించక పోవడం వల్ల గుర్తింపు సంఘం ఏఐటియుసి తో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ లపై అమలు కోసం సర్క్యులర్ జారీ కాకా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, సంస్థ కు శాశ్వతమైన సి అండ్ ఎండి ని, డైరెక్టర్ ఫైనాన్స్ ను నియమించి సమస్యల ను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, మెడికల్ బోర్డు ను నిర్వహించక పోవడం, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ సమస్యల ను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచినా ఇంత వరకు పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం కోల్ బెల్ట్ శాసనసభ్యులు సిపిఐ ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు తప్ప ఇతర పార్టీల కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్ట సభల్లో మాట్లాడకపోవడం విచారకరమన్నారు. సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యం వల్ల సంస్థ దివాలా తీసే పరిస్థితి ఉందని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం కాలపరిమితి 2026 సెప్టెంబర్ వరకు ఉన్న విషయం తెలిసి కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.




# హోమ్ గార్డులకు మెడికల్ హెల్త్ ఇన్సూరెన్స్ అవగాహన

**ఆసిఫాబాద్, జనవరి 08 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి నితికా పంత్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హోమ్ గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికల్ హెల్త్ ఇన్సూరెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం హెచ్డిఎఫ్సి,ఆక్సిస్ బ్యాంకుల భాగస్వామ్యంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో హోమ్ గార్డులకు మెడికల్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత, ఆరోగ్య భద్రతలో దీని ఉపయోగం, అలాగే అనుకోని వైద్య ఖర్చుల నుంచి రక్షణ పొందే విధానంపై అవగాహన కల్పించారు. హోమ్ గార్డ్ ఆర్ఐ విద్యాసాగర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ అడ్మిన్ వామన్ రావు పాల్గొన్నారు. బ్యాంకు ప్రతినిధులు ఇన్సూరెన్స్ పథకాల వివరాలు, లభించే ప్రయోజనాలు, క్లెయిమ్ విధానాలపై హోమ్ గార్డులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, హోమ్ గార్డులు మరియు బ్యాంకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

- కొత్త పింఛన్లు రాక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- వంగరి ప్రవీణ్ ( ప్రజా హక్కుల కార్యకర్త )



**కాగజ్ నగర్ రూరల్ : జనవరి 08 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల మంజూరు జరగకపోవడంతో పేద, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా హక్కుల కార్యకర్త వంగరి ప్రవీణ్ వాపోయారు. సంక్షేమ రాష్ట్రంగా గుర్తింపు పొందిన తెలంగాణలో వృద్ధులు, శాశ్వత దివ్యాంగులు, భర్తలను కోల్పోయిన విధవరాలకు పెన్షన్లు జీవనాధారంగా మారాయని ఆయన పేర్కొన్నారు. అయితే కొత్తగా అర్హత సాధించిన వారు ఈ సహాయం అందుకోలేక ఆర్థికంగా, మానసికంగా కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుతున్న పాత పెన్షన్లు కొంతమేర ఉపశమనంగా ఉన్నప్పటికీ, అనేక మంది అర్హులు సంవత్సరాలుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. పెన్షన్ పథకం పేదలకు ఎంతో భరోసానిస్తుంది. వయస్సు మీదపడిన వృద్ధులు, పని చేయలేని దివ్యాంగులు, కుటుంబ భారం మోస్తున్న విధవరాలకు ఇది ఒక స్థిరమైన ఆదాయ వనరు. ఈ వాస్తవ పరిస్థితిని ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, కొత్త పెన్షన్ల మంజూరుపై దృష్టి సారించాలని కోరుతున్నాను అని వంగరి ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పెన్షన్ లేక జీవనం కొనసాగించడం మరింత కష్టంగా మారిందని ఆయన తెలిపారు. చిన్న వైద్య ఖర్చులకే అప్పుల పాలవుతున్న పరిస్థితులు ప్రభుత్వానికి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పెన్షన్ మంజూరులో పారదర్శకత ఉంటే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని, గ్రామస్థాయిలో అర్హులను గుర్తించి పెన్షన్ అందించాలని సూచించారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, మానవతా దృక్పథంతో కొత్త పెన్షన్ల అంశాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ, ప్రజల ఇబ్బందులను శాంతియుతంగా, బాధ్యతతో ప్రభుత్వానికి తెలియజేయడమే తన కర్తవ్యమని వంగరి ప్రవీణ్ తెలిపారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో శ్యామ్ నాయక్ కు ఘన సన్మానం

**నూతన సంవత్సర శుభాకాంక్షలతో శాలువలతో గౌరవించిన నాయకులు**



**ఆసిఫాబాద్, టౌన్ జనవరి 8 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ గారిని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నార్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువలు వేస్తూ మిఠాయిలను పంచి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, స్థానిక పెద్దలు హాజరై శ్యామ్ నాయక్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజ్, ఇతర మౌలిక సదుపాయాల పనులు చేపట్టాలని, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి 91 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినట్లు వివరించారు. అతని ప్రకారం, దళిత, గిరిజనులు, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా పనిచేస్తే సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని శ్యామ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోసే శంకర్ పటేల్, ఆర్ యం పి వైద్యుల సంఘం మండల కార్యదర్శి కమ్మల వెంకన్న, జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసి కొలవార్ ఆత్మగౌరవ దినోత్సవం

**ఆదివాసీ కోలవార్ సమాజం ఐక్యంగా ఉండి ముందుకు వెళ్ళాలి.**



**చింతల మానేపల్లి:జనవరి 08,(ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా చింతల మానేపల్లి మండలంలోని కోర్సిని గ్రామంలో గురువారం ఆదివాసి కోలవార్ ఆత్మగౌరవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 24వ భీమన్న దేవర జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు అనేక అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన్నేర్వర్ గా ఉన్న కొలవార్ సామాజిక వర్గాన్ని పి వి టి జి గా గుర్తించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 సవరిస్తూ వీరికి హక్కులను కల్పించాలని అన్నారు. అంతరించిపోతున్న జాతుల జాబితాలో ఉన్న ఈ తెగవారు అత్యంత పేద దుర్భారతిని అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఐ టి డి ఏ ల ద్వారా వీరికి 100% రాయితీపై రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. గతంలో మన్నేరువార్లకు రాయితీ రుణాలు వస్తున్న పలు సాంకేతిక కారణాలతో వీరిని పక్కకు పెట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తక్కువ సంఖ్యలో ఉన్న వీరిని ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.

## సిర్పూర్(టి) మేజర్ గ్రామ పంచాయతీ నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిబి నిర్ధారణ ఎక్రే క్యాంపును ఉప సర్పంచ్ ప్రశాంత్, వార్డ్ మెంబర్ లతో కలిసి ప్రారంభించిన సర్పంచ్ నాగమణి



**జనవరి 8, సిర్పూర్ (టి) నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో లోన వెల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్తు భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ యూనిట్ టీబీ నిర్ధారణ ఎక్రే హెల్త్ కార్యక్రమాన్ని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఓడ్డెట్టి నాగమణి, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, వార్డ్ మెంబర్లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 78 మంది టీవీ పీడితులను మెడికల్ సిబ్బంది ఎక్రే తీశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్ స్పందన, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హెడ్నర్స్ శ్రీదేవి,టీవీ ప్రోగ్రామ్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఆర్.సతీష్, ఏఎన్ఎం జలకరి భూదేవి,ఆశ కార్యకర్తలు పాల్గొనడం పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 8 (ప్రజాజ్యోతి):** దివ్యాంగులు సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి శిబిరం నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సదరం శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. సదరం ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అర్హత కలిగిన ప్రతి దివ్యాంగుడికి ధ్రువపత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీ సేవా కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఆలస్యం లేకుండా నిర్ణీత సమయంలోనే పరీక్షలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించారు.

## మల్లిఖార్జునుడు బుక్కయ్యాడు..

**చెన్నూరు జనవరి 08(ప్రజాజ్యోతి):** తహసీల్దార్ నిర్వాకంపై ప్రజావాణిలో పలుమార్లు పిర్యాదు చేసి విసిగిపోయి కోర్టుకు ఎక్కిన ఓ మహిళకు ఊరట లభించింది. ఆమె భర్త పేరున గల భూమిని దొడ్డిదారిన పట్టా మార్పు చేసిన తహసీల్దార్ పై ఇటీవలే చెన్నూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా స్థానికంగా చర్చనీయాంశం అయింది. పట్టణ కేంద్రంలో గల సర్వే నెం 828లో గల 1ఎకరం 3గుంటల భూమిని పట్టణానికి చెందిన మానేం నారాయణ గత నలభై ఏళ్ల క్రితం కొనుగోలు చేసి ప్రస్తుతం సాగు చేస్తున్నప్పటికీ, ఇటీవలే స్థానిక తహసీల్దార్ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పేరున పట్టా మార్చడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ నారాయణ భార్య మానేం లక్ష్మ పలుమార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో పిర్యాదు చేసింది. అయినా ఫలితం లేకపోవడంతో కోర్టును ఆశ్రయించింది. అసైండ్ భూములను పట్టాలుగా మార్చడం, ప్రభుత్వ స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేరున మార్చడం వంటి అక్రమ వ్యవహారాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పిర్యాదులు వెళ్తున్నా కనీస చర్యలు చేపట్టకపోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెన్నూరు తహసీల్దార్ కార్యాలయం నుండే జిల్లా కలెక్టరేట్ కు అధికంగా పిర్యాదులు వెళ్తున్నప్పటికీ తహసీల్దార్కు కలెక్టరేట్ లో విధులు నిర్వహించే ఓ కీలక అధికారి అండదండలు మెండుగా ఉన్న కారణంగానే ఆయనపై వస్తున్న పిర్యాదులు చెత్తబుట్టలకే పరిమితం అవుతున్నాయని, దీనితో తహసీల్దార్ ఆగడాలకు హద్దు లేకుండా పోవడంతో పలు అసైండ్ భూములను ఆయన బినామీ పేరున పట్టాలుగా మార్చినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో అనేక అక్రమాలు జరుగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు తీసుకుంటుండడం సమంజసం కాదని, ప్రజావాణిలో వచ్చిన పిర్యాదుల ఆధారంగా చెన్నూరు జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేపడితే భారీ అక్రమాలు వేలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉన్న మానేం లక్ష్మ కోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేస్తుందని, చట్టాలపై చెప్పులరిగేలా పసిఘట్టలేక చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని, ఇప్పటికైనా చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంపై దృష్టి సారించి అమాయక ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## రాజీవ్ నగర్‌లో ఘనంగా 24వ బీమన్న జయంతి వారోత్సవాలు

**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 8 (ప్రజాజ్యోతి):** బాంబర గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌లో ఆదివాసీ కోలార్ సంఘం ఆధ్వర్యంలో 24వ బీమన్న జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయాలను ప్రతిబింబించే పలు కార్యక్రమాలు నిర్వహించి బీమన్నకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ క్రిష్ణాజీ, ఉప సర్పంచ్ సంతోష్‌తో పాటు సంఘ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీమన్న బోధించిన త్యాగం, ఐక్యత, సేవా భావనలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నేతలు పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య నేర్పాలి



**ఆసిఫాబాద్, జనవరి 08 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం మోట్లగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించారు. విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను నేర్పాలన్నారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆకాంక్షించారు. వ్యక్తి గత పరిశు భ్రత అవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ద

## ఘనంగా ఆదివాసి కొలవార్ ఆత్మగౌరవ దినోత్సవం

**చింతల మానేపల్లి:జనవరి 08,(ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా కౌటాల మండలంలోని గురుడుపేట, ఎదులగూడ, బోధంపల్లి గ్రామంలో గురువారం ఆదివాసి కోలవార్ ఆత్మగౌరవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 24వ భీమన్న దేవర జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ సందర్భంగా పోశన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు అనేక అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన్నేర్వర్ గా ఉన్న కొలవార్ సామాజిక వర్గాన్ని పి వి టి జి గా గుర్తించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 సవరిస్తూ వీరికి హక్కులను కల్పించాలని అన్నారు. అంతరించిపోతున్న జాతుల జాబితాలో ఉన్న ఈ తెగవారు అత్యంత పేద దుర్భారతిని అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఐ టి డి ఏ ల ద్వారా వీరికి 100% రాయితీపై రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. గతంలో మన్నేరువార్లకు రాయితీ రుణాలు వస్తున్న పలు సాంకేతిక కారణాలతో వీరిని పక్కకు పెట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తక్కువ సంఖ్యలో ఉన్న వీరిని ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.

# విద్యుత్ షాక్ తో కన్ను, కాలు కోల్పోయిన బాధితుడు



**ఖానాపూర్ జనవరి 8 (ప్రజా జ్యోతి ):** గత మూడు సంవత్సరాల క్రితం గణపతి నిమజ్జన ఉత్సవాల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం సుభాష్ నగర్ వీధి వడ్డెర సామాజిక వర్గానికి చెందినయువకుడు సూర రాకేష్ కు విద్యుత్ ప్రమాదం జరిగి ఒక కన్ను కోల్పోయి కాలు కరెంట్ షాక్ తో రక్తప్రసరణ లేక నరాలు చల్లగిల్లి నడవలేని స్థితిలో పడి ఉన్నాడు మూడేళ్లుగా ఆర్థిక సహాయం కోసం విద్యుత్ అధికారులతో పాటు వ్యాపారులను ప్రతిపక్ష విపక్ష అధికార పార్టీ అనే భేదం లేకుండా అందరి నాయకులను అర్థించిన సానుభూతి ప్రకటించడం తప్ప తనకు సహకారం ఏమి అందలేదని " ప్రజా జ్యోతి"తో ఆవేదన వ్యక్తం చేశారు సందర్భంగా మాట్లాడుతూ తమకు ఆర్థిక సహకారం కోసం దాతలు ముందుకు రావాలని ఒక ప్రకటనలో కోరారు నిరుపేద కుటుంబానికి చెందిన తాను హమాలీ కూలిగా పనిచేశానని రెక్క ఆడి తే గాని డొక్కాడని పరిస్థితుల్లో శారీరకంగా మూలకు పడ్డానని అ న్నారు అంగవైకల్యం చెంది కరెంట్ షాక్ తో పడిపోవడం వల్ల కుటుంబం అత్యంత దినపరిస్థితిలో ఉందని ఆవేదన చెందారు ఈ మేరకు స్థానిక టిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అధికార పార్టీ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తోపాటు మంత్రి సీతక్కను సైతం ఆర్థిక సహకారం కోసం కోరిన లాభం లేకపోయిందని మదనపడుతూ తమ పొట్ట గడవడానికి ఇబ్బందికరమున్న పరిస్థితుల్లో ఆప్తులు దాతలు వ్యక్తిగతంగా ఫోన్పే ద్వారా ఆదుకోవాలని ప్రకటనలో కోరుతున్నారు ఈ మేరకు ఫోన్ నెంబర్ 8008869510కు తమకు తోచిన విధంగా సహకారం అందించాలని ప్రాధేయ పడుతున్నారు

**బాధితున్ని ఎమ్మెల్యే ఆదుకోవాలి**

గత మూడేళ్ల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురి అయ్యి సుమారు 10 లక్షల రూపాయల పాటు ఖర్చు చేసుకొని అప్పుల పాలై మూలపడ్డ సూరా రాకేష్ కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రభుత్వపరంగా వ్యక్తిగతంగా ఆదుకొని ఆర్థిక సహకారం అందించాలని సూర రాకేష్ కుటుంబంతో పాటు బాధితుని కుటుంబ బంధుమిత్రులు పట్టణవాసులు కోరుతున్నారు ఈ మేరకు ఎలాంటి పనులు చేసుకోకుండా అంగవైకల్యం కలిగిన రాకేష్ కు పెన్షన్ పథకాన్ని ప్రభుత్వపరంగా సాంక్షన్ చేయించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను కోరుతున్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పా టించడం ద్వారా రోడ్డు ప్రమా దాలను అరికట్టవచ్చు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించినప్పుడే అమూల్య మైన మానవ ప్రాణాలను కా పాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువా రం పట్టణంలోని ప్రభుత్వ ఉ న్నత పాఠశాల నెంబర్‌ఒ1లో నిర్వహించిన "2026 జాతీయ రహదారి భద్రత మాసోత్సవా లు" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పా ఠశాల విద్యార్థులు రోడ్డు భద్ర తపై ప్రదర్శించిన నాటికలు, ఉపన్యాసాలు అందరినీ ఆలో చింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన కేవలం పెద్దలకే కాకుండా చిన్ననాటి నుంచే విద్యార్థులకు కలగాలనే ఉద్దేశంతో పాఠశాలల్లో ఇలాం టి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. అతివేగం అ త్యంత ప్రమాదకరమని, వా హనాలు నడిపేటప్పుడు తప్ప నిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధ రించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థా లను విద్యార్థులు తమ తల్లి దండ్రులకు వివరించాలని కోరా రు. 18 సంవత్సరాల లోపు పి ల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ వా హనాలు



నడపకూడదని హె చ్చరించారు. రోడ్డు సంకేతాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించ డం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతతో పాటు చదువుపై కూడా దృష్టి సారించి, రాబోయే పదవ తర గతి పరీక్షల్లో కష్టపడి చదివి జి ల్లాను అగ్రస్థానంలో నిలబెట్టా లని విద్యార్థులకు సూచించా రు. అనంతరం జిల్లా కలెక్టర్, అ దనపు కలెక్టర్, అధికారులు, వి ద్యార్థులు రోడ్డు భద్రత నియ మాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధి కారి శ్రీనివాస్, మండల విద్యా ధికారి సోమయ్య, పాఠశాల ప్ర ధానోపాధ్యాయురాలు నీలాదే వి, కోఆర్డినేటర్ తిరుపతి, మో టార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు త దితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో రాధ

**లక్ష్మణ చాంద, జనవరి 8 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీని గురువారం రోజున స్థానిక ఎంపీడీవో రాథోడ్ రాధా నిర్వహించారు. విద్యార్థులంతా అధిక సంఖ్యలో సీఎం కప్ పోటీలలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం హిస్తుందన్నారు. రెండవ ఎడిషన్ సీఎం కప్ పోటీలను ఈనెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు, గ్రామీణ స్థాయి 28 వ తేదీ నుండి 31 తేదీలలో, మండల స్థాయి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు, నియోజకవర్గాల స్థాయి 10 వ తేదీ నుండి 14వ తేదీలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడంతోపాటు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19 వ ఏదైనా ఉంటే 26వ తేదీలలో నిర్వహించబడతాయని అన్నారు 44 క్రీడాంశాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎంసి వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, ఎంపీఓ నసీరుద్దీన్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.






# నూతన ఎస్సైని సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**లక్ష్మణ చాంద, జనవరి 8 (ప్రజా జ్యోతి) :** మండలానికి నూతన ఎస్సైగా నియమితులైన ఎస్ శ్రావణి ని లక్ష్మణ చాంద ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం రోజున ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. లా అండ్ ఆర్డర్ తో ప్రజలకు రక్షణ కల్పించి మండల ప్రజలకు న్యాయమైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జడ్డి మహేష్, పాత్రికేయులు మెట్టు ప్రసాద్, గుజ్జారి ఈశ్వర్, కె.వి రాజు, ముత్యం, శేఖర్ తదితరులు ఉన్నారు.

# చట్ట బద్ధత లేని లంబాడిలు ఎస్టీలు కాదు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** చట్టబద్ధతలేని లంబాడీలు ఎస్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయాలని, అన్ని నివేదికల ప్ర కారం లంబాడీలు ఎస్టీలు అస లే కాదని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూ రావు అ న్నారు. మాజీ ఎంపీ, మాజీ ఎ మ్మెల్యే, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు నేతృత్వంలో ఆది వాసీ తొమ్మిది తెగల ఐక్య కా ర్యాచరణ కమిటీ అధ్యక్షులు చుంచు రామకృష్ణ, ఆధార్ సొసైటీ ట్రేజరర్ మెట్ల పాప య్య, ఆదివాసీ అడ్వొకెట్ అ సోసియేషన్ న్యాయవాదులు అరేం పాపారావు, వాసం ఆనం ద్ లు కలిసి గురువారం ఢిల్లీ లో కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యుయల్ ఒరం, సహాయ మం త్రి దు ర్గాదాస్ ఉయకే లని మ ర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రం లో ఎన్నో యేండ్లుగా ఎస్టీ లుగా చలామ ణి అవుతున్న లంబాడిలు ఎస్టీ లు కాదని, తాము రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఇప్పటికే ఎన్నో సార్లు రుజువులతో సహా నివేది కలు అందజేశామన్నారు. సు ప్రీంకోర్టు లో కేసు త్వరగతిన పూర్తి అయితే నిజమైన ఆది వాసీ జనాలకు న్యాయం జరు గుతుందన్నారు. ఆర్టికల్ 342 ప్రకారం చట్టభద్దత లేని లంబా డిలను ఎస్టీ లో కలపలేదని దా నికి సంబందించిన ఆధారాల ను, పార్లమెంట్ కమిటీల నివే దికలను మంత్రులకు అందజే శామన్నారు. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివా సీలకు ఫారెస్ట్ అధికారులు ము ప్పు తిప్పలు పెడ్తున్నారని ఇది సరైన పద్దతి కాదన్నారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇప్పటి కొమరం భీమ్ ఆసిఫా బాద్ జిల్లాలోని కుమ్మరి కుం ట, దొంగ చింతగూడ, చెంచు గూడ, బిర్సాయి పేట్, సోనేపు ర, ధర్మాజీపేట్ తదితర గ్రామా ల్లో నివాసం ఉంటున్న ఆదివా సీలకు కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మాన్ యోజన పథకం కింద ఇళ్లు మంజూరు చేసి ఆదుకో వాలన్నారు. ఫారెస్ట్ కోర్ ఏరి యా లో ఉన్న గ్రామాల్లో నివా సం ఉండడానికి సైతం ఆదివా సీ జనాలకు ఇళ్లు లేవని, ఎప్ప టికైనా ఐటీడీఏ కు అనుసంధా నంగా ఇళ్లు మంజూరు చేసి ఆ దుకోవాలని గిరిజన శాఖ మం త్రి సహాయ మంత్రులను కో రారు. అనంతరం ఈనెల 20వ తేదీన వచ్చే తీర్పు కేసు పురోగ తిపై సుప్రీంకోర్టు న్యాయవాది అలాంకి రమేష్ తో చర్చించి రాబోయే రోజుల్లో వ్యవహ రిం చాల్సిన విషయాలపై చర్చిం చారు.



# మానవతా దృక్పథంతో ముం దుకు దాతలు

**కొమురం భీం కాలనీ ఆదివాసి గిరిజన పిల్లలకు బ్లాంకెట్ లు పంపిణీ**



**మావల, జనవరి 8, (ప్రజా జ్యోతి):** చలిలో నివసిస్తున్న ఆ ఆదివాసి గిరిజన పిల్లలను చూసి వా రి గుండెలు తరించి పోయాయి. గుడిసెలలో నివాసము ఉండు చలిలో వణుకుతున్న ఆధివాసి గిరిజనులకు దాతలు అండగా నిలుస్తున్నారు. గత కొంతకాలంగా తాము గుడిసె లో ఉంటున్నామని తమకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాల ని ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా ఎవరూ కనిక రిం చలేకపోతున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వారి పట్ల ని ర్లక్ష్యం వహిస్తున్నారు. మానవీ య కోణంలో ఆలోచించే కొంద రు దాతలు మాత్రం వారికి అం డగా నిలుస్తున్నారు. అదిలా బాద్ జిల్లా మావల మండలం కొమరంభీం కాలనీకి చెందిన నిరుపేఅబశ్రీశ్రీద ఆదివాసి గిరిజన వి ద్యార్థిని, విద్యార్థులకు చలి తీ వ్రతను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో స్పం దించి దుప్పట్లు, బ్లాంకెట్లు అం దజేశారు. ఆ నిరు పేద ఆదివా సి పిల్లలకు తమ వంతు సాహఅబశ్రీశ్రీ యంగా 30మంది విద్యార్థిని వి ద్యార్థులకు ఈ బ్లాంకేట్ లు పద్మా వతి, గోపికిసాన్ పాలివా ల్ నిర్మల్ తో పాటు మురళి, అజయ్,డాక్టర్ ఉదయ్ అనే దాతలు ముందుకు వచ్చి గురువారం కొముురం భీం కాల నీ లో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనమును సందర్శించి వి ద్యార్థిని, విద్యార్థులకు మల, మూత్ర విసర్జన కొరకు తాత్కా లిక మ రుగుదొడ్లు కొరకు 5000, రూపాయలు విరాళం అందించి ఆ ఆదివాసి విద్యార్థి ని విద్యా ర్థులకు అండగా నిలి చారు. పద్మావతి, గోపికిషన్ నిర్మల్ జిల్లాకు చెందిన పలువు రు దాతలు కుమరంభీం కాలనీ లో చదువుతున్న నిరుపేద ఆ దివాసుల కొరకు చలి తీవ్రత దృష్టిలో ఉంచుకొని ఆదివాసి పిల్లల కొరకు 30 మంది పిల్లల కు బ్లాంకిట్ లు ఇచ్చారు. 50 కిలోల బియ్యం కూడా అందజే శారు. సహృదయం తో, మాన వ దృక్పథంతో నిరుపేద ఆది వాసుల కొరకు నిర్మల్ జిల్లా నుంచి అదిలాబాద్ పట్టణం లోని కొమరం భీం కాలనీ నిరు పేద ఆదివాసి పిల్లలకు వచ్చి వాళ్ల పరిస్థితి గమనించి బ్లాం కెట్లు అందించినందుకు వారికి కొముురం భీం కాలనీ తరపున, నిర్వాహణ కమిటీ తరపున తుడుందెబ్బ నాయకులు హృ దయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్య ని ర్వాహణ అధ్యక్షులు గోడం గణేష్, తుడుందెబ్బ జిల్లా ప్ర ధాన కార్యదర్శి వెట్టి మనోజ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, మహి ళా సంఘం జిల్లా ఉపా ధ్యక్షురాలు ఉయిక ఇంద్ర, బహుజ న సీనియర్ నాయకులు గద్దల శంకర్, ఆదివాసి విద్యార్థి సం ఘం గౌరవాధ్యక్షులు మర్సుకో ల అశోక్, స్కూల్ టీచర్ దేవ త, పుస్నక రామేష్,ఉయిక చందు తదితరులు పాల్గొన్నా రు.

# గిరిజన పాఠశాలల అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 8, (ప్రజా జ్యోతి):** గిరిజన సంక్షమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించబడుతున్న గిరిజన సంక్షమ ఆశ్రమ పాఠశా లలు, సంక్షమ వసతి గృహాల లో అభివృద్ధి పనులను ప్రారం భించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తె లంగాణ రాష్ట్ర గిరిజన సంక్షమ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సవ్యసాచిఘోష్ అన్నారు. గు రువారం హైదరాబాద్ గిరిజన సంక్షమ కమిషనర్ కార్యాల యం నుండి అదనపు కార్యద ర్శి సర్వేశ్వర్ రెడ్డి, టి సి ఆర్ టి ఎన్ టి సంచాలకులు సమ జ్వాలలతో కలిసి వీడియో కా న్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్షంచారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మా ట్లాడుతూ గిరిజన సంక్షమ ఆశ్ర మ పాఠశాల, సంక్షమ వసతి గృహాలలో చదువుతున్న వి ద్యార్థినీ, విద్యార్థులకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, దర్తీ ఆబ, డి.ఎ. జుగా, తెలం గాణ ప్రభుత్వం ద్వారా విడుద ల అయ్యే నిధులతో వెంటనే పనులు ప్రారంభించి త్వరిత గ తిన పూర్తి చేయాలని తెలిపా రు. గిరిజన విద్యార్థినీ, విద్యా ర్థులకు పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్ లేకుండా పూ ర్తి స్థాయిలో అందేలా చూడాల ని, ప్రతి విద్యార్థి ఖాతాలో జీరో బ్యాలెన్స్ ఉండాలని అన్నారు. చలికాలం అయినందున ప్రతి గిరిజన సంక్షమ శాఖ సంస్థల లో సోలార్ వాటర్ హీటర్లు, ఉలెన్ బ్లాంకెట్స్ తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలని, ధర్తీ ఆభ జాన్ జన్ జాతీయ ఉ త్కర్ష పథకంలో జిపిఎస్ పాఠ శాలలలో డి. ఎల్. డెస్క్ బల్ల లు, మూత్రశాలలు, అదనపు తరగతి గదులు, సిబ్బంది గది వంటి ప్రతిపాదనలు సంబంధి త గిరిజన సంక్షమ శాఖ ఇంజ నీర్లు తయారు చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షమ శా ఖ ఇన్స్టిట్యూషన్లకు వివిధ ర కాల మరమ్మత్తుల కొరకు 79 కోట్ల 61 లక్షల రూపాయలు వి డుదల అయ్యాయని, రాష్ట్రం లోని 567 గిరిజన పాఠశాలల కు మురుగు కాలువలు, వైట్ వాష్, పారిశుద్ధ్యం, విద్యుత్ ఇతర మరమ్మత్తులు కొరకు ప నులు ప్రారంభించాలని, పను లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. సం బంధిత డి.డి.లు, డి.టి.డి. ఓ. లు జిసిసికి సంబంధించిన పెం డింగ్ బిల్స్ ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని, లేని యెడల సంబంధిత ప్రధానో పాధ్యా యులు, సంక్షమ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని అన్నా రు. 2025-26 విద్యా సంవ త్సరంలో విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు నేరుగా వారి ఖాతాలో జమ కావడానికి విద్యార్థుల బ్యాంక్ ఖాతాల వివరాలు అం దించాలని అన్నారు. ఈ నెల 16, 17 తేదీలలో న్యూఢిల్లీ నుండి గిరిజన సంక్షమ వ్యవ హారాల మంత్రిత్వ శాఖ ఆధ్వ ర్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ వ ర్క్ షాప్ నిర్వహించడం జరు గుతుందని, ప్రతి సమగ్ర గిరిజ నాభివృద్ధి సంస్థ నుండి వివిధ వృత్తులు చేసుకునే 25 మంది గిరిజనులను ఎంపిక చేసి పం పించాలని తెలిపారు.



# సాత్నాల మండలం సర్పంచుల సంఘం అధ్యక్షనిగా కుంచాల మహేందర్

**ఆదిలాబాద్ టౌన్ జనవరి 8 ( ప్రజాజ్యోతి ) :** సాత్నాల మండలం సర్పంచ్ ల సంఘాన్ని గురువారం మండల కేంద్రంలో మండల సర్పంచులు కలిసి ఎన్నుకున్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా కుంచాల మహేందర్ , ఉపాధ్యక్షులుగా మెస్రం శ్యామ్ రావు,కామ్రే కిషోర్ గార్లను అదేవిధంగా ఆత్రం శ్యాంసుందర్నీ కోశాధికారిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్నాల మండల జడ్పిటిసి ఇన్చార్జి పోతురాజు రమేష్, సర్పంచులు పెందుర్ అంజన బాయి, పర్చుకి లక్ష్మబాయి,జాదవ్ గీతాబాయి, రాటోడ్ జయశ్రీ ,ఆత్రం లక్ష్మబాయి, మెస్రం శ్యామ్ రావు, జాదవ్ కాలురామ్, ఆత్రం శ్యాంసుందర్, కామ్రే కిషోర్, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ దినేష్, పంద్రా రాము ,చౌహన్ అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించాలి

**అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అంగన్వాడిలను మోసం చేసిం ది**

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతిపత్రం అందజేసిన అంగ న్ వాడి టీచర్స్ అసోసియేషన్**

**నేరడిగొండ, జనవరి 8, (ప్రజా జ్యోతి):** అంగన్వాడి ఉద్యోగులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని అంగన్వాడి అసోసియేషన్ యూనియన్ నాయకులు కోరారు. సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అంగన్ వా డి టీచర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం నెరడి గొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మ ర్యాద పూర్వకంగా కలిసి విన తిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా అంగన్ వాడి టీచర్లు మాట్లాడుతూ ఎన్నికల ప్రచా రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ కు 18 వేలు వేతనం అందిస్తా మని హామీ ఇచ్చారని, రిటై ర్మెంట్ బెనిఫిట్స్ సైతం అందఅబశ్రీశ్రీ ట్లేదని, తమకు కళ్యాణ లక్ష్మ సైతం రాదని అంగన్ వాడి స మస్యలను అసెంబ్లీ లో ప్రాస్తా వించి ప్రభుత్వంపై ఒత్తిడి తీ సుకురావాలని కోరారు. అనం తరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ హామీల కే పరిమితమైన కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో లేదని, కచ్చితంగా అంగన్ వాడి టీచ ర్లకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, అసెంబ్లీలో ప్రస్తావిం చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొ స్తానన్నారు. తక్షణమే సంబం ధిత అధికారితో మాట్లాడి ప్ర భుత్వానికి, తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు.



# ఆదిలాబాద్ లో అట్టహాసంగా సీఎం కప్ఉ2025 క్రీడా జ్యోతి ర్యాలీ




ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** అదిలాబాదులో అట్టహాసంగా సీఎం కప్ 2025 గ్రేడ్ జ్యోతి ర్యాలీ నిర్వహించారు. ముఖ్య మంత్రి కప్ఉ2025 (రెండో ఎడిషన్) క్రీడా పోటీల ప్రాఅబశ్రీశ్రీరంభోత్స వాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన క్రీడా జ్యోతి (టార్చ్ రిలే) ర్యాలీ గురువారం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్రీడా జ్యోతి వెలిగించి, పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక కొమురం భీం కూడలి వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థులు మానవహారం ప్రద ర్శించి అందరి దృష్టిని ఆకర్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ గ్రామీణ, పట్టణ ప్రాంతా ల్లోని యువ క్రీడాకారులలో దా గి ఉన్న ప్రతిభను వెలికి తీసేం దుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీ లను ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తోందని తెలిపారు. జిల్లాలోని యువత పెద్ద సంఖ్యలో ఈ పో టీల్లో పాల్గొని తమ క్రీడా నైపు ణ్యాన్ని ప్రదర్శించాలని పిలు పునిచ్చారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధా న్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. 'రూరల్ టు గ్లోబ ల్ణ నినాదంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే సీఎం కప్ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీ డల్లో గెలుపు, ఓటములు సహ జమని, గెలవడమే కాదు పా ల్గొనడమే ముఖ్యమని అన్నా రు. జిల్లాలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పేర్లు నమోదు చే సుకొని పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సీఎం కప్ పోటీ లను ఈ నెల 17 నుంచి 22 వ రకు గ్రామీణ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థా యిలో, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి లో, 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీ లను ఫిబ్రవరి 19 నుంచి 26 మధ్య నిర్వహించనున్నట్లు వె ల్లడించారు. మొత్తం 44 క్రీడాం శాలలో పోటీలు జరుగుతాయఅబశ్రీశ్రీ ని వివరించారు.గత సీఎం కప్ పోటీల్లో జిల్లా విద్యార్థులు రా ష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించ డం గర్వకారణమని తెలిపారు. క్రీడలను జీవితంలో భాగం చే సుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవు తుందని అన్నారు. తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహించాలని సూచించా రు. సీఎం కప్ పోటీలను సమ న్వయంతో విజయవంతం చే యాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలా దేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా క్రీడాభివృ ద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఎల్డిఎం ఉత్పల్ కుమార్, వివి ధ శాఖల అధికారులు, క్రీడా కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యా యులు, విద్యార్థులు, క్రీడాకా రులు తదితరులు పాల్గొన్నా రు.

# విద్యార్థుల్లో ఆంగ్ల నై పుణ్యాల ను పెంపొందించాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 8, (ప్రజా జ్యోతి):** నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులకు మెరుగైన విద్యావకా శాలు కల్పించాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా విద్యాశాఖ అధి కారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో ఇంగ్లీష్ ఫౌండేషన్ అభ్యాసన నైపుణ్యాలు, తదిత ర అంశాలపై విద్యాశాఖ అధి కారులతో ఆయన సమీక్ష స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థు లు పోటీ ప్రపంచంలో రాణిం చాలంటే ఆంగ్ల భాషపై పట్టు సాధించడం ఎంతో అవసరమ ని తెలిపారు. దీనికోసం ప్రవేశ పెట్టిన 'ఇంగ్లీష్ ఫౌండేషన్ణ అ భ్యాస కార్యక్రమాన్ని పాఠశా లల్లో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఒ కటి నుండి ఐదవ తరగతి వి ద్యార్థులకు ప్రణాళికలతో బో ధన చేపట్టి, ఆంగ్లం సబ్జెక్టు పై పరీక్షలు నిర్వహించి నైపుణ్యా ల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. నార్నూర్ బ్లాక్ పరిధిలోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా మండల విద్యాధికారులు, ప్ర ధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశిం చారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రో గ్రామ్ కింద నిర్దేశించిన లక్ష్యాల ను చేరుకోవడానికి ప్రతి ఒక్క రూ సమన్వయంతో పని చే యాలని కోరారు. ఈ సమా వే శంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధి కారి రాజేశ్వర్, కో-ఆర్డినేటర్ అజయ్, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపా ధ్యాయులు, సంబంధిత సి బ్బంది పాల్గొన్నారు.

# బెల్లం వ్యాపారి పై కేసు నమోదు



**సిరికొండ, జనవరి 8, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండల కేంద్రంలోని మొహమ్మద్ ఖలీద్ ఆలీ కిరా ణా షాపులో ఎక్సైజ్ అధికారి సిబ్బందితో కలిసి తనిఖీలు ని ర్వహించగా సుమారు 195 కేజీల బెల్లం, 2 కెజీ ల పటిక లభించిందని, మొహమ్మద్ ఖలీద్ ఆలీ పై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలి పారు. ఎవరైనా బెల్లం వ్యాపా రులు గుడుంబా తయారు దా రులకు బెల్లం అమ్మితే కేసులు నమోదు చేసి బైండోవర్ చే యించడం జరుగుతోందని పే ర్కొన్నారు. బైండోవర్ ఉల్లంఘి స్తే 1,00,000 ( లక్ష రూపాయ లు) జరిమానా లేదా ఒక సంవ త్సరం జైలు శిక్ష విధించడం జ రుగుతుందని ఇచ్చోడ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫేకర్ అహ్మద్ తెలిపారు. ఎవరైనా గంజాయి, గుడుంబా, దేశీదరు అమ్మినా , కలిగి ఉన్నా, రవాణా చేసినా కేసులు నమోదు చేస్తామని ఎ క్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫేకర్ అ హ్మద్ హెచ్చరించారు.

# విద్యార్థులు రోడ్డు భద్రత నియ మాలు పై అవగాహన కలిగి ఉండాలి

రవాణా శాఖ ఆర్డిఓ ప్రవీణ్ కుమార్

**సిరికొండ, జనవరి 8, (ప్రజా జ్యోతి):** విద్యార్థులు రోడ్డు భద్రత ని యమాలపై అవగాహన కలిగి ఉండి వారి తల్లిదండ్రులకు కూ డా అవగాహన కల్పించాలని ఆర్టీవో అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్ర తా మాసోత్సవాలలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహిం చారు. గురు వారం అవగాహన సదస్సు కార్యక్రమం సిరికొండ హైస్కూల్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులతో పాటు తోటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు రాలు, విద్యార్థిని, విద్యార్థిలకు అవగాహన కలిపించారు. ఈ సదస్సులో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రవాణా శా ఖ ఆర్ టి ఓ ఆఫీసార్ ప్రవీణ్ కుమార్, శ్వేతా, సిరికొండ స ర్పంచ్ బొడ్డు దత్తాత్రీ, ఉప స ర్పంచ్ తోకల రాజు, వార్డు స భ్యులు షేక్ ఇమామ్, హెల్త్ డిపార్ట్మెంట్, మహేష్, గ్రామస్తు లు కత్తెర్ల తిరుపతి, గురు మూ ర్తి, బొడ్డు రాములు, పాల్గొని ప్ర వీణ్ సార్ సర్పంచ్ బొడ్డు దత్తా త్రీ మాట్లాడుతూ విద్యార్థులకు తమ తల్లిదండ్రుల ప్రాణాలకు కాపాడుకునే బాధ్యత మీపై ఉంటుందని చెప్పారు. పిల్లల తల్లిదండ్రులు కానీ అన్నద మ్ములు కానీ కుటుంబ సభ్యు లు కానీ వేరే ఊరుకు వెళ్లే ప్ర యాణంలో తలకు ఎలిమెంట్ తప్పనిసరిగా పాటించాలని లే నిపక్షంలో అనుకోకుండా ఏదై నా యాక్సిడెంట్ జరిగినప్పు డు తల భాగంలో దెబ్బ తగిలి నప్పుడు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని,తాము కూడా అనాధాలుగా మిగిలిపో తామని చెప్పవలసిన బాధ్యత మీపై ఉంటుందని కోరారు. హె ల్మెట్ తో పాటు డ్రైవింగ్ లైసె న్స్, ట్రాఫిక్ రూల్స్, బైకు ఇ న్సూరెన్స్ ఇలాంటివి అన్ని రూ ల్స్ పాటించాలని మీ తల్లి దం డ్రులతో పాటు కుటుంబ స భ్యులకు గ్రామ ప్రజలకు చె ప్పాలని, కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

